నేటి దినపత్రిక
# సూర్య
ఆదివారం
21 జనవరి
2024
పేజీలు 8
పల్నాడు జిల్లా

## ఊహించని ఖర్చులతో నేతల్లో టెన్షన్

- ఖర్చు తడిసి మోపెడు
- ఊహించని ఖర్చులతో టెన్షన్
- గత ఎన్నికల కంటే డబల్ ఖర్చు
- ఓటర్లు, ద్వితీయ, తృతీయశ్రేణి నేతల వ్యయం
- ప్రచారం, నేతలకు నజరానాలు, గిఫ్టులు
- మందు,ప్రచార సామాగ్రి, సభలుకు వ్యయం
- ఒక్కొక్క అభ్యర్థికి రూ.50 కోట్లు అంచనా

నేటి దిన పత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా

రాజకీయాలు చూడటానికి రాజకీయ సింహాసనంలో ఊరేగినట్లుగా కనిపిస్తోంది. అధికార దర్పంతో అందరితో సలాంలు కొట్టిచ్చుకోవచ్చున్న భావన ఉంటుంది. అయితే దాని అంతరాలలోకి వెళితే కాని దానిలోని లోటుపాట్లు అర్ధం కావు. పరిస్థితి ఎలా ఉంటుంది అంటే కోర్టులో ఓడినోడు అక్కడే ఏడిస్తే..గెలిచినోడు ఇంటికి వెళ్ళి ఏడుస్తాడన్న విధంగా ఉంటుంది. కొర్టులలో లక్షఉ వెచ్చిస్తే.. రాజకీయాలలో గెలుపు ఓటముల తేడా లేకుండా అధికార,ప్రతిపక్ష అభ్యర్థులిద్దరు ఒకే విధంగా ఖర్చు చేయాల్సిందే. గతానికి నేటికి ఎన&ఇనకల ఖర్చులలో అనేక వ్యత్యాసాలు కనిపిస్తున్నాయి.దేశంలో ఎన్నికల ప్రక్రియ మొదలైన నాటి నుంచి నేటి వరకు జరిగిన అనేక ఎన్నికల ఖర్చు నానాటికి పెరుగుతూ వస్తోంది.గతంలో కంటే భిన్నంగా సాగుతోన్న ఎన్నికల వ్యయం నిబంధనల పరంగా ఒకటి ఉంటే అంతర్గతంగా దానికి పదింతలు ఉంటుందంటే అతిశయోక్తి కాదు. ఒకప్పుడు అభ్యర్థుల త్యాఆగనిరతిని,మంచివ్యక్తులను ఎన్నుకున్న ప్రజలు నేడు ఎవరు ఎక్కువగా ఓటుకు ఇస్తారో వారికే ఓటు వేస్తామన్న స్థాయికి వ్యవస్థ దిగజారింది అంటే అతిశయోక్తి కాదు. ఈ విషయంలో ప్రభుత్వం కూడా అనేక చర్యలు తీసుకుంటున్నా ఓటర్లు తమ ఓటుకు డబ్బు తీసుకుంటూనే ఉన్నారు.ఇదిలావుండగా, వివిధ పార్టీల తరుపున ఎమ్మెల్యే అభ్యర్థిగా టిక్కెట్ తెచ్చుకున్న నేతలు సుమారు రూ. 50 కోట్ల వరకు ఖర్చు చేయాలన్న నిబంధన విధించి మేము పెట్టుకుంటామని చెప్పిన నేతలకే టిక్కెట్లు ఇస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. కులరక్కిసి తరిమి వేయాల్సిన పార్టీల అధినేతలు వాటిన పెంచి పోషిస్తున్నారన్న భావన కూడా వ్యక్తమవుతోంది. అదే విధంగా టిక్కెట్లు ఇచ్చే విధానాన్ని బట్టి కూడా అర్ధం అవుతోంది.పరిస్థితులు ఎలా ఉన్నాయంటే డబ్బు లేనిదే టిక్కెట్లు వచ్చే పరిస్థితి నేటి రాజకీయ వ్యవస్థలో లేదన్న భావన సర్వత్రా వ్యక్తమవుతోంది. రూ. 50 కోట్లు ఖర్చు చేసి నెగ్గిన నేతలు నిజాయితీగా ఎలా ఉంటారన్న భావన కూడా ఓటర్ల లో వ్యక్తం కాకపోవడం విచారకరం. ఓటు అమ్ముకుని అవినీతి వీరే దారి చూపెడుతోన్న నేపథ్యంలో రాజకీయులు లంచాలు తీసుకుంటున్నారన్న వ్యాఖ్యలు ఏమేరకు న్యాయమో ఓటర్లే ఆలోచించాలి.ఓటుకు డబ్బు తీసుకున్న వ్యక్తులు ప్రశ్నించే హక్కును కూడా కోల్పోతారన్న నగ్న సత్యాన్ని కూడా తెలుసుకోవాలి.

**2019 కంటే వచ్చే ఎన్నికలలో అధిక వ్యయం:**

2019లో ఓటుకు రూ.1500 చొప్పున నేతలు పంపిణీ చేశారని ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో వచ్చే ఎన్నికలలో ఓటుకు రూ.2 వేలు చొప్పున ఇవ్వాల్సి ఉంటుందని ముందుగానే ప్రణాళికలు సిద్ధం

మిగతా 3వ పేజీలో

# వచ్చే సార్వత్రికం చాలా హాట్ గురూ..!!






రాజకీయ నాయకుల అభ్యర్థనలను

## పరిగణలో తీసుకోవాలి

-జిల్లా కలెక్టర్ శివ శంకర్

నరసరావుపేట మేజర్ న్యూస్

ప్రత్యేక సారాంశ సవరణ-2024 కార్యక్రమంలో రాజకీయ పార్టీల అబ్యర్ధనలను సకాలంలో పరిష్కరించి తగు వివరణలను ఇవ్వాలని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి అన్నారు.శనివారం స్థానిక నరసరావుపేట కలెక్టర్ కార్యాలయం విడియో కాన్ఫరెన్స్ హాలు నుండి మండల అధికారులు, రెవిన్యూ డివిజినల్, మునిసిపల్ అధికారులతో మిగతా 3వ పేజీలో

# రాజకీయ చదరంగంలో.. వైసీపీ రారాజు చెక్

- టిడిపి,జనసేన జనబాహుళ్యంలో విస్తృత ప్రచారం
- ఉమ్మడి కార్యాచరణతో వైసీపీకి చుక్కలేనా..?
- రాజకీయ చదరంగంలో చెక్ తప్పంటోన్న ప్రతిపక్షాలు
- బిజేపితో పొత్తు ఉన్నా లేకపోయినా విజయం టిడిపి, జనసేనదే
- భవిష్యత్ రాజకీయాలు టిడిపి, జనసేనదే అనే విధంగా వ్యూహం

రాష్ట్రంలో అంతుచిక్కని రాజకీయ చందరంగం నడుస్తోంది.ఒక వైపు ప్రత్యర్థులు బలపడకుండా చేయాలని వైసిపి భావిస్తోన్న నేపథ్యంలో టిడిపి,జనసేన పార్టీలు జనబాహుళ్యంలో విసీత ప్రచారంతో వైసిపికి చెక్ పెట్టాని చూస్తున్నాయి.ఈ రెండు ఆడుతోన్న రాజకీయ చదరంగంలో భౌవిష్యత్తు రాజకీయం టిడిపి,జనసేన పార్టీలదే పైచేయి అన్నట్లుగా వ్యవహరిస్తున్నాయి. దీని కోసం ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేసుకుంటున్నట్లు సమాచారం అందుతోంది. ఇప్పటికే క్షేత్ర స్థాయిలో టిడిపి, జనసేన శ్రేణులు రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది.ఇటీవల వైసిపిలో జరుగతోన్న పరిణామాలు వాటికి అనుకూలంగా మలుచుకుంటున్నాయి. ముఖ్యంగా వైసిపి అంటేనే విరక్తిగా ఉన్న నేతలను తమవైపుకు తిప్పుకోవాలని భావిస్తున్నారు. ఇదిలావుండగా, ఆంధ్రలో బిజేపి తన ఉనికి నిలబెట్టుకునే ప్రక్రియలో అన్నీ పార్టీల అధినేతలకు తాయాలాలు ఆఫర్ చేస్తుంది. ఈ నేపథ్యంలో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపికి స్థానం లభించాలంటే ఏదో ఒక పార్టీని ప్రజల్లో లేకుండా చేయాన్న భావనతో సూపర్ స్కెచ్ వేసినట్లు తెలుస్తోంది. బిజేపి చేపట్టిన ఆపరేషన్‌ను ముందుగానే పసిగట్టిన టిడిపి అందుకు అనుగుణంగా వ్యూహం మార్చినట్లు తెలుస్తోంది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో తమదే విజయం అన్నట్లుగా ఉండాలని దీనికి చతుర్ముఖ వ్యూహాన్ని అమలు చేసి విజయం సాధించాలన్న భావనతో టిడిపి, జనసేన ఉన్నాయి.



నేటి దిన పత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా

మారుతోన్న రాజకీయాలకు అనుగుణంగా పార్టీలు తమ వ్యూహ, ప్రతివ్యూహాలను కూడా

మిగతా 3వ పేజీలో

## పౌరహక్కుల దినోత్సవం నిర్వహించాలని విజ్ఞప్తి



సత్తెనపల్లి, ప్రతినిధి మేజర్‌న్యూస్ జస్టిస్ పున్నయ్య కమిషన్ ఆదేశాలు మేరకు ప్రతి నెల చివరి తేదీల్లో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించాలని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రిజినల్ కో-ఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప అన్నారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో శనివారం సత్తెనపల్లి మండల తహసీల్దార్ సురేష్ నాయక్ కి వినతిపత్రం సమర్పించారు. మండలంలోని ప్రతి నెల ఏదైనా ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకొని ఆగ్రామంలో తహసీల్దార్ అధ్యక్షతన మండలంలో ఉన్న అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పోలీస్ డిపార్ట్మెంట్, రెవెన్యూ డిపార్ట్మెంట్, పంచాయతీ రాజ్, విద్యాశాఖ, మండల అభివృద్ధి శాఖ, ప్రజాసంఘాలు, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, గ్రామ పెద్దల సమన్వయంతో సంక్షేమం, అభివృద్ధి, రక్షణ చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించాలని చిన్నప్ప విజ్ఞప్తి చేశారు.

## అయోధ్య శ్రీరాములు వారి జెండాలను పంపిణీ చేసిన గర్రె రామారావు



కారంపూడి, మేజర్‌న్యూస్

పల్నాడు జిల్లా కారంపూడి పట్టణమునందు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం వద్ద ఈనెల 22న అయోధ్యలో జరిగే శ్రీరాముల వారి ప్రతిష్ట సందర్భంగా కారంపూడి పట్టణంలో 200 జెండాలను దాత గర్రె రామారావు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగినది. ప్రతి ఇంటింటికి కూడా శ్రీరాముల వారి జెండా కట్టి ఈనెల 22వ తారీకు సోమవారం అయోధ్య జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ వారిచ్చిన అక్షితలు 12 గంటల 10 నిమిషములకు ఇంట్లో ఉన్న సభ్యులు మొత్తం శ్రీరామ జయ జయ రామ నామస్మరణతో అక్షంతలు శిరస్సును చల్లుకోవాలి సోమవారం సాయంత్రం ఐదు దీపాలను వెలిగించి రెండు దీపాలు దేవుని మందిరంలో ఉంచి రెండు దీపాలు వాకిలికి ఎడమవైపు ఒకటి కుడివైపు ఒకటి ఐదవ దీపం తులసి కోట వద్ద వెలిగించి 108 సార్లు శ్రీరామ జయ రామ నామస్మరణ చేసి అయోధ్య శ్రీరాములు వారి ఆశీస్సుల తో ఈ కార్యక్రమాలు చేయాలి శ్రీరాములవారి జెండాల పంపిణీ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ సభ్యులు ఆర్యవైశ్య సోదరులు యువజనులు భక్తజనులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ జన్మభూమి అయోధ్యలో ఈనెల 22న శ్రీరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవం



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

సత్తెనపల్లి పట్టణం శ్రీరామ జన్మభూమి అయోధ్యలో ఈనెల 22న శ్రీరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు హెల్ప్ ఫౌండేషన్ రైల్వే గేటు దగ్గర ఉన్న కోదండ రామ సాయి సన్నిధానము ను శుద్ధి చేసే కార్యక్రమాన్ని చేపట్టి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి ఏ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ..దేవాలయాలు విశ్వాసానికి చిహ్నాలు, మనసుకు శాంతిని కలిగిస్తాయని, అద్భుతాలకు ఆధ్యాత్మిక జ్ఞానానికి విముక్తికి మార్గాలని అన్నారు. హెల్ప్ ఫౌండేషన్ వారు సుగంధ ద్రవ్యాలతో ఆలయాన్ని శుద్ధి చేయడం అనేది ఒక వినూత్నమైనటువంటి కార్యక్రమము. ఈ దేవాలయాన్ని ఎన్నుకొని శుభ్రపరచడం చాలా సంతోషదాయకమైనటువంటి విషయమన్నారు. హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కంచర్ల బుల్లిబాబు మాట్లాడుతూ... శ్రీరాముని చూసి రాజనీతి, తండ్రి యెడల భక్తి భావము, లాంటి గుణాలు కలిగి చిన్ననాటి నుంచే హిందూ సంప్రదాయాలను పిల్లలకు అలవాటు చేసినట్లయితే వారు ఏ పని లోనైనా అవరోధాలను ఎదుర్కొనే శక్తి సిద్ధిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు సురేష్, సోమశేఖర్, ఏసురత్నం, లక్ష్మణ్ పాల్గొన్నారు.

# తిరుపతికి పాదయాత్రగా బయలుదేరిన ఎల్లినేడి దంపతులు





సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

సత్తెనపల్లి పట్టణం, రఘురామ్ నగర్ నందు యెల్లినేడి శ్రీనివాస్ లక్ష్మి తులసి దంపతులు నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని, సత్తెనపల్లి నియోజకవర్గం నుంచి కన్నా లక్ష్మి నారా యణ విజయం సాధించాలని కోరుకుం టూ... తిరుమల- తిరుపతి కి శనివారం పాద యాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా కన్నా లక్ష్మి నారాయణ విచ్చేసి వారి పాద యాత్ర కు సంఘీ భావం తెలిపి వారితో కొంత దూరం ప్రయా ణిం చారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు యెల్లినేడి రామస్వామి, భీమినేని వందనదేవి, సత్తెనపల్లి, ముప్పాళ్ళ మండల పార్టీ అధ్యక్షులు ఆళ్ళ అమరేశ్వరావు, బత్తుల నాగేశ్వరావు, పల్నాడు జిల్లా అధికార ప్రతినిధులు ఆళ్ళ సాంబయ్య, పూజుల వెంకటకోటయ్య, కంబాల వెంకటేశ్వర్లు, దివ్వెల శ్రీనివాసరావు, రాష్ట్ర తెలుగురైతు కార్యదర్శి కోమటినేని శ్రీనివాసరావు, పట్టణ పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కటకం రామకృష్ణ, జానీ బాబు, నాయకులు పొట్ల ఆంజ నేయులు, మార్కెట్ రాజు, అజయ్, నోముల ప్రకాష్, షేక్ వలి, బందారు నాగరాజు, రావి పాటి మధు బాబు, కట్ట రమేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దస్తావేజులేఖర్ల సంఘం అధ్యక్షుడిగా గుత్తా గురునాథం



వినుకొండ, మేజర్‌న్యూస్

దస్తావేజు లేఖర్ల సంక్షేమ సంఘం నూతన అధ్య క్షునిగా గుత్తా గురు నాథం ఏకగ్రీవం గా ఎన్నికయ్యారు. దస్తావేజులేఖర్ల సర్వసభ్య సమావేశం లో నూతన కమిటీ ఎన్నిక జరిగింది. ఎన్నికైన నూతన కమిటీ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణ మండపంలో శనివారం ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి రాష్ట్ర దస్తావేజు లేఖర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర కోశాధికారి సిహెచ్. నాగ సత్యనారాయణ మూర్తి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు పైలా సతీష్, పామ ర్రు కమిటీ అధ్యక్షులు గోగినేని సుబ్బారావు (సుబ్బు) ముఖ్య అతిధులు గా హాజరై నూతన కమిటీచే ప్రమా ణ స్వీకారం చేయిం చారు. వినుకొండ నియోజకవర్గం అధ్యక్షునిగా గుత్తా గురునాథం, గౌర వ అధ్యక్షునిగా గోనుగుంట్ల ఘంటా రావు, ఉపాధ్యక్షుడిగా అమ్మ తపూడి వెంకట్రావు, సంయుక్త కార్య దర్శిగా ఏ. హనుమంతరావు, కార్య నిర్వ హక కార్యదర్శిగా షేక్ సైదా, కోశా ధికారిగా కే హనుమంత ఆచారి ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్ర కోశాధికారి నాగ సత్య నారా యణ మూర్తి మాట్లాడుతూ దస్తా వేజు లేఖరు లు ఐకమత్యంగా ఉండి సమస్య లను పరిష్కరించు కోవాలని సూచిం చారు. నూతన కమిటీకి దస్తావేజు లేఖరులు, టైపిస్టులు స్టాంపు వెండర్లు, సహాయకులు అభినందనలు తెలిపారు.

# అంగన్వాడిల సమస్యలు వెంటనే పరిష్కారించాలి



గురజాల, మేజర్‌న్యూస్

అంగన్వాడీల న్యాయపరమైన డిమాండ్స్ ను ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాలని గురజాల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కటికం అంకారావు డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడీలు చేస్తున్న నిరవధిక దీక్షకు మద్దతుగా గురజాల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కటికం అంకారావు పాల్గొని శనివారం సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు అవుతున్న ఉద్యోగస్తులు ఎక్కడ రోడ్డెక్కిన పాపన పోలేదని ఈ ప్రభుత్వంలో మాత్రమే జరిగిందని ఆయన ఎద్దేవా చేశారు. రానున్న జనసేన టిడిపి సంయుక్త ప్రభుత్వంలో అంగన్వాడీలకి అండగా ఉంటామని ఆయన తెలిపారు. స్థానిక వైసిపి నేతలు అంగన్వాడీలను బెదిరించడం దౌర్భాగ్యమైన చర్యని ఆయన మండిపడ్డారు. రానున్నది మా ప్రభుత్వమేనని, మీరు ప్రతిపక్ష పాత్ర వహించాల్సి ఉంటుందనే విషయాన్ని గుర్తుం చుకోవాలన్నారు. అనంతరం అంగన్వాడీలతో కలిసి రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి టౌన్ ప్రెసిడెంట్ అడపా శ్రీనివాసరావు, నాయకులు పోటు నాగేశ్వరావు, నేలవలి బోల్లయ్య, శరమాల హనుమంతరావు, జనసేనా నాయకులు పసుమర్తి మనీ, గురసాల ప్రసాద్, సిపిఐ నాయకులు రమణారెడ్డి పాల్గొన్నారు.

## బాధిత బాలిక కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలి

- దళిత సంఘాల డిమాండ్

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

పిడుగురాళ్ల మండలంలోని ఓ గ్రామానికి చెందిన దళిత బాలిక పై లైంగిక దాడికి ఒడిగట్టిన దుర్మార్గపు ఉపాధ్యాయుడిని కఠినంగా శిక్షించాలని, బాధితురాలికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో అండగా ఉండాలని సత్తెనపల్లి దళిత సంఘాలు డిమాండ్ చేశాయి. శనివారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసారు. బాధిత బాలిక చదువును పూర్తిస్థాయిలో ప్రభుత్వమే బాధ్యత తీసుకొని చదివించాలన్నారు. సబ్ ప్లాన్ నిధుల నుంచి తక్షణం రూ. 30 లక్షల ను ఆ కుటుంబానికి ఆర్థిక సాయం గా అందించాలని దళిత సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు తాళ్లూరి అమర్ నాద్, సత్తెనపల్లి ఆత్మీయ సమ్మేళ నాయకులు పచ్చల నాగేశ్వరరావు, బందారు ఏలియా, చిలక రమణ డిమాండ్ చేశారు.

# 41వ రోజుకు చేరిన అంగన్వాడీల సమ్మె





వినుకొండ, మేజర్‌న్యూస్

సురేష్ మహల్ రోడ్ లోని అంగన్వాడీల సమ్మె 40 వ రోజుకు చేరింది. శనివారం వినుకొండ నరసరావుపేట రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో అన్ని ప్రజా సంఘాల పార్టీలు మద్దతు తెలియజేశారు సుమారు 45 నిమిషాల పాటు రాస్తారోకో కొనసాగింది జనసేన పార్టీ నాయకులు నీశంకర శ్రీనివాసరావు మాట్లాడుతూ 40 రోజులుగా అంగన్వాడీలు సమ్మె చేస్తుంటే ప్రభుత్వానికి కనబడడం లేదా పరిష్కారం చేసే వరకు మా జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు మద్దతుగా ఉంటామని తెలియజేశారు అలాగే ఏఐటియుసి జిల్లా కార్యదర్శి ఏ మారుతి వరప్రసాద్ 40 రోజులుగా ఆడపిల్లలు రోడ్ల మీద ఉంటే ప్రభుత్వం ఇంత మొద్దు నిద్రపోతుంది ఇంకా ఎన్ని రోజులు ఇలా చేస్తారో మేము చూస్తాము అన్నారు అలాగే మజిలీస్ పార్టీ నుండి SK. బాజీ కాంగ్రెస్ పార్టీ నుండి ఆర్కే నాయుడు జనసేన పార్టీ నుండి వీర మహిళలు ఉషారాణి భాగ్యలక్ష్మి పాల్గొని మద్దతు తెలియజేశారు ఆమ్ ఆద్మీ పార్టీ రూబెన్ సిపి ఎం పార్టీ నాయకులు బొంకూరి వెంకటేశ్వర్లు సిఐటియు అధ్యక్షులు కే హనుమంత రెడ్డి అంగనవాడి జిల్లా ట్రెజరర్ ఏ లక్ష్మీ ప్రసన్న ఈపూర్ నుండి సూర్యకాంతం పి అనురాధ సెక్టార్ లీడర్స్ డి బీబులు నిర్మల సిహెచ్ గాయత్రి జి పద్మ బి శ్రీదేవి హరిత పి ఉమాశంకరి మధ్యాహ్న భోజనం నాయకులు తిరుమల లక్ష్మి రమాదేవి సీత మొదలైన వారు పాల్గొన్నారు.

## నా కుమారులు రాజకీయాల్లోకి రారు

**గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు**



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్:** రాజకీయాల్లో కొంత మేరకు నా కుమారులు తిరిగినా వారు వ్యాపారాల్లోనే ఉంటారని గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాస రావు అన్నారు.ప్రత్యక్ష రాజకీయాల్లోకి నా వారసులు రారన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీలో ఉండరన్నారు. నేను నా పిల్లల్ని రాజకీయాల్లోకి తేవాలనుకోవడం లేదని యరపతినేని వ్యాఖ్యానించారు.

## వచ్చే సార్వత్రికం.. చాలా హాట్ గురూ..!!

(మొదటి పేజీ తరువాయి)

చేసుకుంటున్నారు. పార్టీలు కూడా వచ్చే ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్న నేపధ్యంలో ఎక్కడ కూడా డబ్బుకు వెనుకాడకుండా ఉండాలని చెపుతూ ఎన్నికలకు సంబంధించి ఒక్కఒక్క అభ్యర్థి రూ.50 కోట్లు ఉంటేనే టిక్కెటు అడగాలని ముందుగానే షరతు పెడుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తు తున్నాయి. ఆప్రకారంగానే టిక్కెట్లు ఇస్తున్నట్లు తెలుస్తోంది. గతంలో నియోజకవర్గంలో ఒక పార్టీ అభ్యర్థి రూ.35 కోట్లు వ్యయం చేస్తే ప్రత్యర్థి పార్టీ అభ్యర్థి అంతకు తగ్గకుండా ఖర్చు పెట్టాలి లేదంటే వెనుకబడి పోతీమన్న భావనరలో తాహతుకు మించి ఖర్చు చేశారు. అదే విధంగా వచ్చే ఎన్నికలు కూడా అదే విధంగా ఉండబోతున్నఅయి. వచ్చే సార్వత్రిక ఎన్నికలు లా హాట్‌గురూ..అనే పంథాలో నడుస్తున్నాయి. ప్రధాన పార్టీలకు చావో రేవో అనే విధంగా ఎన్నికలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్న తరుణంలో గ్రామ స్థాయి నుంచి నియోజకవర్గం స్థాయి వరకు వివిధ స్థాయిలలో ఖర్చు చేస్తూనే ఉండాలి.గ్రమ స్థాయి లీడరు నుంచి నియోజకవర్గం స్థాయి లీడరు వరకు వివిధ ఖర్చులకు సంబంధించి ప్రతి రోజు అభ్యర్థులు ఇస్తూనే ఉండాలి. బూతు స్థాయి లీడర్లకు కూడా ఖర్చుల నిమిత్తం ఇవ్వఆల్సిందే. ఇందులో కొందరికి గిఫ్టులు కూడా పంపిణీ చేయాలి. అదే విధంగా పార్టీలో ఇంటింటి ప్రచారం చేయ నిమిత్తం వారికి కూడా రోజు వారీ చెల్లించాల్సిందే. వారి బిర్యాని ఖర్చులతో పాటుగా3 మందుకు కూడా ఖర్చులు ఇవ్వాల్సిందే.ప్రత్యర్థి పార్టీకి సంబంధించిన ఎవరైనా కోవర్టులు ఉంటే వారికి భారీ నజరానాలు అందించాల్సిందే. ఒకటి కాదు.. రెండు కాదు. తమ లీడర్లలో ఎవరైన అలిగితే వారిని సముదాయించడానికి వారికి పదవులు,డబ్బు తాయితాలు ఇవ్వాల్సిందే.నియమోజకవర్గంలో ఎంత మంది ఓటర్లు ఉన్నారో ఏరియాలను బట్టి వారికి ఓటుకు రేటు కట్టి ఇవ్వఅల్సిందే. ఇన్ని ఎత్తుల అయితే ఎన్నికల రోజు అయ్యే ఖర్చు కూడా అధికంగానే ఉంటుంది.ఒక పార్టీ విషయానికి వస్తే, ప్రచారం చేసే టప్పుడు జరిగే తంతు మామూలుగా ఉండదు. సభలు, సమావేశాలు చేసినప్పుడు ఒక్కరోజే 20 నుంచి 30 లక్షలు వ్యయం అవుతుందనడంలో ఏ మాత్రం సందేహం లేదు.

**నేతల్లో ఎన్నికల ఖర్చుపై టెన్షన్ టెన్షన్:**

రానున్న ఎన్నికలకు సంబంధించి అయ్యే ఖర్చులకు సంబంధించి ఇప్పటి నుంచే నేతల్లో టెన్షన్ మొదలైనట్లు తెలుస్తోంది. నియోజకవర్గంలో సుమారు రూ.50 నుంచి 60 కోట్లు ఖర్చు అవ్వచ్చన్న భావనలో సర్వత్రి వ్యక్తమవుతోంది.ఎన్నకల కమీషన్ నిబంధనలప్రకారం ఎలా ఉన్నా అంతర్గత ఖర్చులు మాత్రం కోట్ల రూపాయలలో అయ్యే అవకాశం ఉంది. దీంతో ప్రధాన పార్టీలలో అభ్యర్థులు ఒక వైపు ఖర్చును చూసి ఆందోళన చెందుతున్నా..రాజకీయంలో రాణించాలంటే తప్పదు అన్న భావన వ్యక్తమవుతోంది. కొన్ని నియోజవర్గాలలో వాటిని తిరిగి సంపాదించుకునే అవకాశం ఉన్నా...కొన్ని నియోజకవర్గాలలో అందులో సగం కూడా వచ్చే అవకాశం ఉండదు. దీంతో ఆయా నియోజకవర్గఆలలోని అభ్యర్థులు, నేతలు టెన్షన్ పడుతున్నారు.

## రాజకీయ నాయకుల అభ్యర్థనలను పరిగణలో తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రత్యేక సారాంశ సవరణ-2024 పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ.పి రేషియో పెంచాలా చూడాలని, అలాగే దివ్యాంగులను గుర్తించి వారికి ఓటు హక్కు కల్పించాలన్నారు. 18-19 సంవత్సరముల వారికి ఓటు హక్కు కల్పించేలా చూడావులన్నారు. అంతే కాకుండా ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు వేగవంతంగా చేయాలని ఆదేశించారు. ఈ నెల 22 వతేదిన తుది జాబితా విడుదల చేయనున్న నేపధ్యంలో దానికి అవసరమైన అన్ని పనులు సజావుగా పూర్తి చేయాలని తెలిపారు. తుది జాబితా విడుదల అనంతరం ప్రతి పోలింగ్ స్టేషన్లలో అందుబాటులో ఉంచాలన్నారు. ఈ నెల 25 వ తేదిన ఓటర్స్ డే సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి ప్రజలలో ఓటు హక్కు పై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి నియోజిక వర్గంలో స్వీప్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా రెవిన్యూ అధికారి శ్రీ.వినాయకం తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ కుటుంబాలకు చేయూత చెక్స్



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ వై. రవిశంకర్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలో వివిధ కారణాలతో మృతి చెందిన కానిస్టేబుల్ కుటుంబాలకు చెక్కులను పంపిణీ చేశారు. కొద్ది రోజుల క్రితం పోలీస్ డిపార్ట్మెంట్ పనిచేస్తూ అనారోగ్యం, రోడ్డు ప్రమాదంలో మరణించిన హెడ్ కానిస్టేబుల్స్ కు ఒక్కో కుటుంబానికి లక్ష రూపాయల చొప్పున చేయూత చెక్కులు పంపిణీ చేసిన అదనపు ఎస్పీ (అడ్మిన్) ఆర్ రాఘవేంద్ర, అదనపు ఎస్పీ (ఆర్మడ్ రిజర్వ్) డి రామచంద్ర రాజు అందజేశారు. పల్నాడు జిల్లా డిస్ట్రిక్ట్ ఆర్మడ్ నందు పోలీస్ హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న పి శేషగిరి రావు అనారోగ్యంతో మృతి చెందారు.శేషగిరి రావు సతీమణి మల్లీశ్వరి కి పోలీస్ అసోసియేషన్ తరపున రూ.1,00,000/- చెక్కును అందజేయడం జరిగింది. కోటప్ప కొండ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలైన చిలకలూరిపేట రూరల్ హెడ్ కానిస్టేబుల్ టి.వెంకటేశ్వర్లు మృతి చెందడంతో ఆయన భార్య తడవర్తి మేనకా దేవి పోలీస్ అసోసియేషన్ తరపున 1,00,000/- చెక్కు ను అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) రాఘవేంద్ర, అదనపు ఎస్పీ (ఆర్మడ్ రిజర్వ్) రామచంద్ర రాజు, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు మాణిక్యాల రావు పాల్గొన్నారు.

## వాసవిక్లబ్ మాచర్ల అధ్యక్షుడిగా చెన్నకేశవరావు

**మాచర్ల టౌన్ మేజర్ న్యూస్ :** వాసవిక్లబ్ మాచర్ల చెన్నకేశవ వి204ఏ మాచర్ల శాఖ అధ్యక్షులుగా ఓరుగంటి చెన్నకేశవరావు,సెక్రటరీగా పందిరి నరసింహారావు, కోశాధికారిగా చుండూరు సత్యనారాయణను నియమిస్తూ వాసవి క్లబ్ గవర్నర్ కొలిశెట్టి శివ సుబ్రహ్మణ్యం నియామక పత్రం శనివారం అందించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు చెన్నకేశవరావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సక్రమంగా నెరవేరుస్తానని, పేద ఆర్యవైశ్యులకు కావలసిన కనీస అవసరాలను గుర్తిస్తూ వారికి సహకారం అందిస్తానని అన్నారు. వాసవి క్లబ్ జిల్లా ఆఫీసర్లుగా చందోలు నాగేశ్వరావు, పోలిశెట్టి పిచ్చయ్య,తిరివీధివెంకట నాగేశ్వరరావు, వెలుగూరి వెంకటేశ్వర్లుకు డిస్టిక్ గవర్నర్ శివ సుబ్రహ్మణ్యం నియామక పత్రాలు అందజేశారు. ఈ సమావేశంలో జిల్లా క్యాబినెట్ సెక్రటరీ తవ్వా నాగమల్లేశ్వరరావు, జోన్ చైర్మన్ వంకాయల కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## గీత దాటిన ఏ అధికారిని వదిలి పెట్టే ప్రసక్తి ఉండదు : మాజీ మంత్రి ప్రత్తిపాటి



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో అధికార వైకాపా సేవలో తరిస్తూ ఒళ్లు మరిచి, గీత దాటి ప్రవర్తిస్తున్న ఏ అధికారిని వదిలే పెట్టే ప్రసక్తే ఉండదని మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు హెచ్చరించారు. రానున్న ఎన్నికల సన్నాహాలలో భాగంగా పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులతో శనివారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చెప్పారని, సజ్జల ఆదేశించాడని, స్థానిక వైకాపా నేతల్ని ప్రసన్నం చేసుకోవాలని ఇంతకాలంగా దారితప్పిన అధికారులకు అరాచకాలకు కాలం చెల్లినట్లే అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట నియోజకవర్గ జనసేన సమన్వయకర్త తోట రాజా రమేష్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రత్తిపాటి రానున్న రోజుల్లో మరికొందరు ఉన్నతాధికారులు, ఐఏఎస్, ఐపీఎస్‌లపై తప్పకుండా ఈసీ చర్యలు ఉంటాయని అన్నారు. టీడీపీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన ఏ ఒక్క అధికారిని వదిలి పెట్టే అవకాశం లేదని ప్రత్తిపాటి అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు వున్నారు.

## జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో కన్వీనర్‌గా పెంటేల బాలాజీ నియామకం

**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు పెంటేల బాలాజీ గత పది సంవత్సరాలుగా జనసేన పార్టీకి సేవలందిస్తున్నారు. పార్టీ కోసం నిస్వార్ధంగా పనిచేస్తూ ఇప్పటివరకు పార్టీని చిలకలూరిపేటలో నిలబెట్టిన ఘనత బాలాజీ కి దక్కుతుంది. సేవలు మర్చిపోకుండా పార్టీ అధిష్ఠానం అతనికి సెంట్రల్ ఆంధ్ర కో కన్వీనర్ గా పదవి బాధ్యతలు అప్పగించారు. బాలాజీ మీడియాతో మాట్లాడుతూ పార్టీ నాకు అప్పగించిన బాధ్యతలను శక్తి వంచన లేకుండా చేస్తానని ఈ ఇచ్చినందుకు తన హృదయపూర్వక కృతజ్ఞతలు పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కి తెలియజేశారు.



# రాజకీయ చందరంగంలో వైసీపీ రారాజుకు చెక్..!!

(మొదటి పేజీ తరువాయి)

మార్చుకుంటున్నాయి. మిత్రులుగానే ఉంటూ ప్రియమైన శత్రువులుగా రూపాంతరం చెందుతున్నారు. ప్రత్యర్థి పార్టీ అవసరాలను తమకు అనుకూలంగా మార్చుకుంటూ ఎన్నికల యుద్ధంలో తమకు గుర్తింపు తెచ్చుకునే విధంగా వ్యూహం పన్నుతున్నాయి.ఈ నేపధ్యంలో బిజెపి పేరు ప్రముఖంగా విన్పిస్తున్నా టిడిపి మాత్రం బిజెపి వలలో పడకుండా జాగ్రత్త పడుతోంది.ఈ క్రమంలో తన సహచర మిత్రుడు పవన్ కళ్యాన్‌కు రాజకీయంగా విస్తృత ప్రచారం లభించే విధంగా రాజకీయ చదరంగాన్ని సిద్ధం చేసిన బిజెపికి టిడిపి,జనసేన అధినేతలు జలక్ ఇచ్చేటట్లుగా ఉన్నట్లు వారి వ్యవహార శైలిని బట్టి అర్థమవుతోంది.ఈ చదరంగంలో టిడిపిని పక్కకు నెట్టాలన్న వ్యూహం వ్యూహం వేసిన బిజెపికి టిడిపి అర్థం కాకుండా దెబ్బకొట్టింది. చంద్రబాబు అరెస్టు నేపధ్యంలో టిడిపిని బలహీనంగా చేసి తమ హవాను కొనసాగించాలని భావించిన బిజెపికి నిరాశే మిగిలింది.ఈ తరుణంలో జనసేన అధినేత పవన్ కళ్యాన్ జైలులో చంద్రబాబు కలవడమేకాకుండా, చంద్రబాబు విడుదల తర్వాత కూడా పవన్ కళ్యాన్ బాబును కలిశారు. అంటే ఇక్కడ బిజెపి అవసరం లేదన్న సంకేతాన్ని కూడా పంపినట్లుగా రాజకీయ వర్గాలలో చర్చ జరుగుతోంది.కాగా, ఇప్పటికే జనసేనాని అనేక మార్లు బిజెపి పెద్దలను కలిశారు. ఈ తరుణంలో ఒక నిర్దిష్టమైన రూట్ మ్యాప్‌ను పవన్ కళ్యాన్‌కు ఇచ్చినట్లుగా చెపుతున్నారు. టిడిపికి ప్రియమైన శత్రువుగా ఉంటూనే వారిని ప్రచారంగంలో లేకుండా చేయడానికి రాజకీయ చదరంగం మొదలు పెట్టినట్లుగా చెపుతున్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపితో కలిసి వెళ్ళాలా..వద్దా అనే అంశంపై మాట్లాడకుండా నాన్చుతూ వ్యూహాత్మకంగా వెనుకబడే విధంగా చేస్తున్నారన్న భావన సర్వత్రా వ్యక్తమవుతోంది.

**జనసేన పొత్తుతో మారుతోన్న సమీకరణం:**

టిడిపి, జనసేన కలయితో జిల్లాలో రాజకీయ సమీకరణం మారే అవకాశం ఉంది.టిడిపి ఒంటరిగా వెళితే ఒక రిజల్టు, జనసేనతో కలిసి వెళితే మరో రిజల్టు వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు.కాగా,టిడిపి,జనసేన కలిసి పోటీ చేస్తే ఉమ్మడి గుంటూరు జిల్లాలో సుమారు 12 నియోజకవర్గాలలో తీవ్రప్రభావం చూపే అవకాశం ఉంది. ముఖ్యంగా పల్నాడు జిల్లాలోనే నాలుగు నియోజకవర్గాలలో తీవ్ర ప్రభావం చూపే అవకాశాలు కన్పిస్తున్నాయి. ముఖ్యంగా నర్సరావుపేట, గురజాల,పెదకూరపాడు, సత్తెనపల్లి నియోజకవర్గాలలో జనసేన ప్రభావం ఉంటుందని భావిస్తున్నారు. గురజాలలో సుమారు 27 నుంచి 30 వేల వరకు కాపు సామాజిక ఓట్లు ఉన్నట్లు తెలుస్తోంది. అదే విధంగా పెదకూరపాడు, సత్తెనపల్లిలోకూడా 20 నుంచి 25 వేల కాపు ఉన్నట్లు చెపుతున్నారు. ఈ నేపధ్యంలో అభ్యర్థులు దగ్గర నుంచి ఎన్నికలు అయి పోయేంత వరకు ముందస్తు ప్రణాళికతో వ్యూహాత్మకంగా అడుగులు వేయాలని నిర్ణక్ష్మిఇంచుకున్నారు. ఈ నేపధ్యంలో ఎక్కడ ఎవరికి ఎక్కువగా బలం ఉంటుందో అక్కడ వారికి సీటు ఇచ్చి గెలిపించుకోవాలని భావిస్తున్నారు. త్వరలోనే ఉమ్మడి మేనిఫెస్టోను విడుదల చేయాలని భావిస్తున్నారు. అయితే వైసిపి ఇస్తున్న పథకాలనే మళ్ళీ వీరు ఇస్తానంటే మాత్రం ప్రజలు ఇద్దరిని బేరీజు వేసుకునే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఈనేపధ్యంలో అన్నీ అంశాలను పరిగణలోకి తీసుకుని రానున్న ఎన్నికల్లో అధికార వైసిపి రారాజుకు చెక్ పెట్టాలని చతుర్ముఖ వ్యూహాన్ని అమలు చేయాలని భావిస్తున్నారు.

## పార్టీ నాయకుడి పెద్దకర్మ కార్యక్రమంలో యువనేత డాక్టర్ కోడెల శివరాం



పెదకూరపాడు, మేజర్‌న్యూస్

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కోడెల కుటుంబానికి అత్యంత ఆప్తులు యర్రం చిన్న నరసింహా రావుకు సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు, యువనేత డాక్టర్ కోడెల శివరాం ఘనంగా నివాళులు అర్పించారు. పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం దొండపాడు గ్రామానికి చెందిన పార్టీ నాయకులు యర్రం చిన్న నరసింహారావు ఇటీవల కాలం చేశారు. నేడు ఆయన దశదినము కార్యక్రమంలో భాగంగా బంధుమిత్రుల ఆహ్వానం మేరకు కార్యక్రమానికి హాజరైన యువనేత డాక్టర్ కోడెల శివరాం నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబంతో ఉన్న అనుబంధాన్ని స్మరించుకుంటూ కుటుంబ సభ్యులకు ధైర్యం తెలిపారు. కార్యక్రమంలో కోడెల వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కోడెల అభిమానులు పాల్గొన్నారు.

## రసూల్ బి మృతికి రాజేష్ నాయుడు సంతాపం



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్

మండలంలోని సొలస గ్రామానికి చెందిన షేక్ నబిసాహెబ్ భార్య షేక్ రసూల్ బి అనారోగ్యంతో మృతిచెందారు. సమాచారం తెలుసుకున్న వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు శనివారం వారి ఇంటికి వెళ్లి రసూల్ భీ ని పరామర్శించి అతని భార్య మృతికి సంతాపం తెలిపారు. మట్టి ఖర్చులకు రూ.10,000లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు మల్లెల కోటేశ్వరరావు, మద్దూరి భాస్కరరెడ్డి, మద్దూరి సంజీవరెడ్డి పావులూరి శ్రీనివాసరెడ్డి, బొంతా రమణయ్య, తులం గోవిందు, ఇనాదుల ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం భూసేకరణ వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ శివశంకర్

నరసరావుపేట, మేజర్‌న్యూస్



రాష్ట్ర ప్రభుత్వం సూచించిన విధంగా పాత్రికేయులు ఇంటి స్థలాల విషయమై త్వరితగతనం భూసేకరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోదేటి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం నరసరావుపేట స్థానిక కలెక్టర్ కార్యాలయం లోని ఎస్సార్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి రెవెన్యూ డివిజనల్ అధికారులతో మరియు కమిటీ సభ్యులతో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల మంజూరు పై కమిటీ తొలి విడత సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా మొత్తం మీద 213 దరఖాస్తులు ఆన్లైన్లో వచ్చాయని అందులో నరసరావుపేట డివిజన్లో 154, గురజాల డివిజన్లో 25 అదేవిధంగా సత్తెనపల్లి రెవిన్యూ డివిజన్లో 34 దరఖాస్తులు వచ్చాయన్నారు. సదరు దరఖాస్తులను త్వరితగతిన నిశితంగా పరిశీలించి నివేదికను సిద్ధం చేయాలని అంతేకాకుండా అవసరమైన భూసేకరణ పనులు త్వరితగతిన చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి శ్రీ వినాయక %శీ%, లవ కుమార్ రెడ్డి,బుచ్చిబాబు ఇతరులు పాల్గొన్నారు.

# పెద్దపులిని చంపిన కేసులో 12 మంది అరెస్ట్

మాచర్ల టౌన్, మేజర్ న్యూస్

పలనాడు జిల్లా వెల్దుర్తి మండలం పిచ్చయ్యబావి తండా సమీపంలో పొలానికి పెట్టిన విద్యుత్ వైర్లు తగిలి డిసెంబర్ నెలలో పెద్దపులి మరణించింది. ఈ విషయం డిసెంబర్ 17న అటవీశాఖ అధికారుల దృష్టికి వచ్చింది విద్యుత్ షాక్ తగిలి మృతి చెందిన పులిని విద్యుత్ వైర్లు పెట్టిన వ్యక్తి మరికొందరు కలిసి పులి మృతదేహాన్ని ఊరికి దూరంగా తీసుకువెళ్లి కాల్చి బూడిద చేశారన్న విషయం తెలుసుకున్న అటవీశాఖ అధికారులు విచారణ ప్రారంభించారు. విచారణలో గ్రామస్తులు సహకరించకపోవడం అసలు విషయం చెప్పకపోవడంతో డాగ్ స్క్వాడ్ ను పిలిపించి దర్యాప్తు జరిపించారు. పులిని కాల్చిన ప్రదేశం వద్ద సంచరించిన డాగ్స్ గ్రామంలోని 14 మంది ఇళ్ల వద్దకు వెళ్లడంతో అటవీ శాఖ అధికారులు వారందరిపై కేసు నమోదు చేశారు ఆ 14 మందిలో ఒక ఇద్దరిని అరెస్టు చేయడం కోర్టుకు పెట్టడం జరిగింది. వెంటనే బెయిల్ రావడంతో వారు విడుదలయ్యారు. అటవీ శాఖ అధికారులు పులి ని కాల్చిన ప్రదేశంలో బూడిద ఎముకలను సేకరించి ల్యాబ్ కు పంపించడం జరిగింది. ఆ రిపోర్టు జనవరి 18 వ తారీఖున అటవీ శాఖ అధికారులకు అందింది. చనిపోయింది పులే అని లాబ్ అధికారులు ధ్రువీకరించారు. దాంతో ఆ కేసులో మిగిలిన 12 మంది నిందితులను



అటవీశాఖ అధికారులు శుక్రవారం అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసి శనివారం మాచర్ల మున్సిఫ్ కోర్టులో హాజరు పరిచారు. శుక్రవారం రాత్రి వారిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు అటవీశాఖ అధికారులు ఎఫ్ ఆర్ వో వెంకటరమ సబ్ డి ఎఫ్ ఓ విజయలు తెలిపారు. ఈ కేసులో ముందుగా సోమ్లా నాయక్ బాణావతి నాగరాజు లను అరెస్టు చేశారు. తాజాగా శనివారం అదే గ్రామానికి చెందిన మరో 12 మందిని అరెస్టు చేసి కోర్టుకు పెట్టారు పెద్దపులి నీ చంపిన విషయం దానిపై విచారణ జరుగుతున్న విషయాన్ని అటవీశాఖ అధికారులు అప్పటినుంచి ఇప్పటివరకు చాలా గోప్యంగా ఉంచారు. అటవీ శాఖ అధికారులు నిందితులు సహకరించడం లేదని తాము చంపలేదని అంటున్నారని డాగ్ స్క్వాడ్ వారి ఇళ్ళకి వెళ్లడంతో దానిపై విచారణ జరిపి కేసు నమోదు చేయడం జరిగిందని చెప్తున్నారు. నాగార్జునసాగర్ మార్కాపురం వన్యప్రాణి విభాగ అటవీ ప్రాంతంలో ఒక పెద్ద పులి రెండు పులి పిల్లలు తిరుగుతున్నాయని రెండు పిల్లలలో ఒక పిల్ల కొండపై నుండి పడి చనిపోయినట్లుగా అధికారులు అనధికారికంగా చెబుతున్నారు. రెండో పిల్ల తల్లి నుండి విడిపోయి తన వేట ప్రదేశాన్ని వెతుకులాడు కొనే ప్రయత్నంలో భాగంగా ఈ విద్యుత్ తీగల కు తగిలి చనిపోయినట్లుగా అధికారులు చెబుతున్నారు. అటవీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల్లో ఈ పులి పిల్ల కనిపించడం లేదని పిచ్చయ్య తండా గ్రామస్తులు దాన్నే చంపి ఉంటారని నిర్ధారణకు వచ్చినట్లుగా అధికారులు చెబుతున్నారు.

## జీడీసీసీ బ్యాంకు సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



వినుకొండ, మేజర్‌న్యూస్

పట్టణం లోని ఎమ్మెల్యే కార్యాలయం నందు జిడిసిసి బ్యాంకు వారి ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయగా, వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో జిడిసిసి బ్యాంకు ఛైర్మన్ సీతారామాంజనేయులు (రాము) పాల్గొని మాట్లాడుతూ, జిడిసిసి బ్యాంకు తో అనేక ప్రయోజనాలు ఉన్నాయని, ప్రజలు గమనించి వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ, ప్రజలకు అనేక రకాలుగా రుణాలు పొందే అవకాశం ఉందని, తక్కువ వడ్డీ రేట్లు తో సులుగా రుణాలు పొందే అవకాశాలు జిడిసిసి బ్యాంకు వారు కల్పిస్తున్నారని. సొసైటీ బ్యాంకు ల ద్వారా రైతుల కు అనేక రకాల ఉపయోగాలు ఉన్నాయని సూచించారు. సొసైటీ బ్యాంకు ల సహాకారం తో మన నియోజకవర్గంలో కోల్డ్ స్టోరేజ్ లు గోదాము లు, పెట్రోల్ బంక్ లతో పాటు సోసైటీ బిల్డింగ్ ను కూడా నిర్మాణం చేయటం జరిగిందని గుర్తు చేశారు.

## ఆదిరెడ్డి పార్థివ దేహానికి నివాళి అర్పించిన ఎమ్మెల్సీ మర్రి



నాదెండ్ల, మేజర్‌న్యూస్

చందవరం గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిమ్మిరి ఆదిరెడ్డి కొద్ది రోజులుగా అనారోగ్యం తో బాధపడుతూ ఈరోజు ఉదయం స్వర్గస్తులైనారు. ఈవిషయం తెలుసుకొని చందవరం లోని వారి ఇంటి వద్ద ఉన్న పార్థీవ దేహానికి నివాళులు అర్పించి,కుటుంబ సభ్యుల ను పరామర్శించిన శాసనమండలి సభ్యులు మర్రి రాజ శేఖర్ ,గొట్టిపాటి సాంబశివరావు వారితో అంకిరెడ్డి , గొంటు సిద్దారెడ్డి , తిమ్మిరి మస్తాన్ రెడ్డి, రామిరెడ్డి , గుడునూరి శ్రీనివాసరెడ్డి , వెంకట్రామిరెడ్డి తదితరులున్నారు.

# ఈశ్వర్ ఇంజనీరింగ్ కాలేజీలో ఉచిత కంటి వైద్య శిబిరం

నరసరావుపేట, మేజర్‌న్యూస్

స్థానిక కేశానుపల్లిలోని ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల నందు శనివారం ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల వ్యవస్థాపకులు జనాబ్ షేక్ దాదా సాహెబ్ 10వ వర్గంతి సందర్భంగా కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ మరియు జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి పెదకాకాని వారి ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా వరబాబు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ యలవర్తి పరబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ సర్వేంద్రియానాం నయనం ప్రధానం మానవుని శరీరంలో కళ్ళు చాలా సున్నితమైనవని మరియు ముఖ్యమైనవి వాటిని తగు జాగ్రత్తలతో కాపాడుకోవాలన్నారు. ఈ రోజుల్లో వయస్సుతో సంబంధం లేకుండా చాలా మంది కంటి సమస్యలతో బాధ పడుతున్నారని ఎందుకంటే ఎక్కువగా సెల్ ఫోన్ లు వాడటం తద్వారా నిద్రలేమితనం తో చిన్న వయసులోనే కంటి చూపు మందగించడం జరుగుతుందని తెలియజేశారు. అందరూ కాలానుగుణంగా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా విచ్చేసిన వరబాబు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్



అధినేత డాక్టర్ యలవర్ది నరబాబు మాట్లాడుతూ ఈశ్వర్ కళాశాల నిర్వహిస్తున్న ఈ కంటి వైద్య శిబిరం ప్రజలకు చాలా బాగా ఉపయో గపడుతుందని, దీనిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని, తెలియజేశారు. సమగ్ర కంటి పరీక్షలు తప్పనిసరి అని సూచించారు.ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ షేక్ మీరావలి మాట్లాడుతూ మా తండ్రిగారైన జనాబ్ షేక్ గాడా సాహెబ్ ని స్మరించుకుంటూ ప్రజలందరికీ ఉప యోగపడాలనే సదుద్దేశంతో ప్రతి యేటా లాగానే ఈ కంటి వైద్య శిబిరం నిరహించామని దానికి శంకర కంటి ఆసుపత్రి వారు బాగా సహకరించా రని తెలియజేశారు.ఈ మెగా క్యాంపు నందు సుమారు 495 మంది స్త్రీలు 211 మంది పురుషులు మరియు 52 నుంది చిన్నపిల్లలు మొత్తం 758 మందికి కంటి పరీక్షలు జరుగగా 346 మంది కంటి శస్త్ర చికిత్స కు అర్హులయ్యారని వీరిని డాక్టరు గారు తెలిపిన తేదీలలో శంకరు కంటి అసుపత్రికి పంపుటకు కళాశాల నుండి బస్సు సదుపాయం కలుగజేస్తామని మరియు ఈ రోజు ఒక 50 మందిని శస్త్రచికిత్స నిమిత్తం శంకర కంటి ఆసుపత్రికి తీసుకొని వెళ్ళడం జరిగిందని షేక్ కరీం మోహిద్దీన్ తెలియజే శారు.ఈ మెగా క్యాంపు ద్వారా గత 9 సంవత్స రాల నుండి షేర్ దాదా సాహెబ్ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచిత కంటి పరీక్షలు మరియు శస్త్రచికి త్సలు నిర్వహిస్తున్నారు. గత 9 సంవత్సరాలలో సుమారు 1374 మంది ఉచితంగా శంకర్ కంటి ఆస్పతిలో ఉచితంగా శస్త్రచిత్సలు చేయించుకు న్నారని కంటి పరీక్షల అనంతరం శస్త్రచికిత్సల కొరకు అర్హులైన వారిని కూడా ట్రస్ట్ వారే ఆస్పత్రికి చేర్చి చికిత్స అనంతరం తిరిగి వారి ఊరికి తీసుకు రావడం జరుగుతుంది. మరియు కంటి పరీక్షలకు వచ్చిన వారికి బోజన సదుపాయం కూడా ట్రస్ట్ వారేయేర్పాటు చేస్తారని కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ షేక్ మస్తాన్ షరీఫ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బిపిన్ రాహుల్ మరియు క్యాంప్ ఇంచార్జ్ సైదులు ని దుశ్శాలువాతో సత్క రించడం జరిగింది. మరియు ఈ కార్యక్రమం లో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది. కంటి హాస్పిటల్ సిబ్బంది మరియు ఎన్ఎస్ఎస్ వాలెంటీర్లు పాల్గొన్నారు.

# మాతృ మరణాలపై సమీక్ష



నరసరావుపేట మేజర్‌న్యూస్

జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి చాంబర్ నందు డాక్టర్ బి రవి అధ్యక్షతన సబ్ డిస్ట్రిక్ లెవెల్ మాతృ, శిశు మరణాలపై సమీక్ష సమావేశము జరిగింది. దుర్గి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జరిగిన ఒక మాతృ మరణము, రెడ్డిపాలెం, ఎడ్లపాడు, 75 తాళ్లూరు, పిడుగురాళ్ల, క్రోసూరు మరియు కారం పూడి లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలలో జరిగిన ఆరు శిశుమరణాల పై సమీక్ష సమావేశం నిర్వహించి ఈ మాతృ, శిశు మరణాలను సంభవించడానికి గల కారణాలను సంబంధిత హాస్పటల్ వారి నుండి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సంబంధిత వైద్యాధికారులు మరియు కాన్పులు నిర్వహించిన ప్రైవేటు వైద్యశాల నుండి హాజరైన గైనకాలజిస్ట్, అనస్తిష్టు, చిన్నపిల్లల వైద్యులను. విచారించి మరణాలకు దారి తీసిన కారణాలను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో ఈ విధమైన మాతృ, శిశు మరణాలు జరగరాదని సూచించారు. గర్భిణీలందరిని తగు విధముగా పోషకాహారం తీసుకునే విధంగా తగిన సమయానికి అన్ని గర్భిణీ పరీక్షలు అనగా హిమోగ్లోబిన శాతం మరియు గర్భస్థ శిశువు యొక్క కదలికలను అన్నింటిని తెలుసు కునుటకు గాను ఆరోగ్యశ్రీ పథకం కింద ఏర్పాటు చేయబడిన ఉచిత, అల్ట్రా సోనోగ్రఫీ మరియు టిఫ పరీక్షలను చేయించుకునే విధంగా గర్భిణీ స్త్రీలను ప్రోత్సహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ రంగారావు, డాక్టర్ గీతాంజలి, డాక్టర్ మంత్రు నాయక్, డాక్టర్ రాంబాబు అనస్తీసియా, డాక్టర్ లక్ష్మణరావు చిన్నపిల్లల వ్యాధి నిపుణులు, సురేఖ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు, తల్లిదండ్రులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అడుదాం ఆంధ్ర మండలస్థాయి విజేతలకు బహుమతుల ప్రధానం





వినుకొండ మేజర్‌న్యూస్:

నియోజకవర్గంలోని శావల్యాపురం మండల కేంద్రం అయినలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శాసన సభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు పాల్గొని, మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు బహుమతులను అందజేసారు. ముందుగా క్రీడాకారులను పలకరించారు. బొల్లా మాట్లాడుతూ దేశంలోనే మెట్టమెదటి సారి ఆటల పండుగను తీసుకొచ్చిన ప్రభుత్వం వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అని తెలిపారు. యువత ఆటల్లో రాణించే విధంగా వారికి ప్రభుత్వం తరపున ఇలాంటి పోటీల ద్వారా వారిలో ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసేందుకు దోహదపడుతుందని తెలిపారు. ఆటల వలన శరీర వ్యాయామం కలిగి ఆరోగ్యం మెరుగుపడేందుకు దోహదపడుతుందని తెలిపారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ద్వారా మట్టిలోని మాణిక్యాలను వెలికి తీసి క్రీడల్లో ప్రపంచ స్థాయికి ఎదిగేందుకు వీలు కలుగుతుందని అన్నారు. కార్యక్రమంలో వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడుతో పాటుగా సంబంధితశాఖ అధికారులు, నియోజకవర్గస్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 10వ వార్డులో రూ.40లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

చిలకలూరిపేట, మేజర్ న్యూస్

పట్టణంలోని 10వ వార్డులో బెల్జియం కంపెనీ పక్కన రూ.40లక్షల సచివాలయ నిధులతో మూడు సీసీ రహదారులు, కాల్వల నిర్మాణానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బషీర్ మేస్త్రి, మునిసిపల్ వైస్‌ఛైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు, వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి, మైనార్టీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ దరియావలి, పంగులూరి వెంగళరాయుడు, 9వ వార్డు కౌన్సిలర్ విల్సన్, సాపా సైదావలి, సయ్యద్ జమీర్, షేక్ ఖాజావలి, షేక్ అహ్మద్, పఠాన్ మస్తాన్‌వలి, నాగభైరు వెంకట్, సింగారెడ్డి కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాల అమలు తీరుపై సమీక్ష




నరసరావుపేట మేజర్‌న్యూస్

ప్రభుత్వ పథకాలను పల్నాడు జిల్లాలో ఏ విధంగా అమలు చేస్తున్నారు అనే దానిపై కమాండ్ కంట్రోల్ సిబ్బందితో డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ స్పందన హాల్లో శనివారం సమావేశం జరిగింది.ప్రభుత్వ పథకాలైన అమలు ప్రక్రియ "ఆదుదాం ఆంధ్రా" జగనన్న ఆరోగ్య సురక్ష, జగనన్న కార్డుల పంపిణీ, జగనన్నకు చెబుదాం "స్పందన" కార్యక్రమం , కుల గణన సర్వే తదితర కార్యక్రమాలపై కమాండ్ కంట్రోల్ స్టాఫ్ ఏ విధంగా పనిచేస్తున్నారు అని ఆరా తీశారు. పల్నాడు జిల్లా ఖ్యాతిని రాష్ట్రంలో ప్రథమ స్థానంలో ఉంచాలన్నది తమ లక్ష్యమని అన్నారు. అందులో భాగంగానే కమాండ్ కంట్రోల్ ను కలెక్టరేట్ లో ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో డి.డి.ఓ మహాలక్ష్మి, ఎంపీడీవో షేక్. గౌస్య బేగం, జిల్లాలోని అన్ని మండలాల కమాండ్ కంట్రోల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవ పట్ల నుంచి అవగాహన అవసరం

### బాపట్ల వ్యవసాయ కళాశాల జాతీయ సేవా పథకం ప్రత్యేక అధికారి డాక్టర్ ఉషారాణి



సత్తెనపల్లి రూరల్, మేజర్‌న్యూస్ :

పాఠశాల స్థాయికి సామాజిక సేవ పట్ల విద్యార్థులకు కనీసం అవగాహన ఉండాలని తద్వారా నాయకత్వ లక్షణాలు మెరుగుపడతాయని బాపట్ల వ్యవసాయ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక అధికారి ఉషారాణి అన్నారు. కళాశాల వ్యవసాయ బిఎసిసి చివరి ఏడాది విద్యార్థినులు మండలంలో నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకం క్యాంపు విజయవంతంగా కొనసాగుతోంది. శనివారం ముప్పాళ్ల మండల లోని చాగంటివారి పాలెం గ్రామంలో ప్రత్యేక క్యాంపులో భాగంగా గ్రామంలో పలు చోట్ల స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు పరిసరాలను శుభ్రం చేసి, చెత్తను తొలగించారు. పరిశుభ్రతపై అవగాహన కలిపించారు. డాక్టర్ శర్వాణి మాట్లాడుతూ సమాజంలోని అన్ని అంశాల పట్ల కనీస అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధం

### రెండు లక్షలు ఆస్తి నష్టం



పెదకూరపాడు మేజర్‌న్యూస్:

మండల పరిధిలోని చిన్న మక్కెన గ్రామంలో విద్యుత్‌షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు పూర్తిగా దగ్ధమైంది. ఒకే ఇంట్లో మూడు కుటుంబాలు నివాసముంటున్నారు. పొన్నం శ్రీనివాసరావుకు చెందిన రూ. 20వేలు నగదు 1,80,000 సామాగ్రి పూర్తిగా బుగ్గిపాలయ్యాయి. సంఘటనా స్థలాలకి స్థానికులు చేరుకొని మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. స్థానిక నాయకులు మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి తక్షణ సాయం అందించారు. వీఆర్వో జాన్ సైదా సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదానికి జరిగిన కారణాలు నష్టం అంచనా వేసి ఉన్నత అధికారులకు రిపోర్ట్ చేశారు. పూర్తిగా దగ్ధమైన ఇల్లు ఎలాంటి సామాగ్రి లేకుండా నిస్సహాయంగా ఉన్న కుటుంబానికి స్థానిక స్కూల్లో ఆశ్రమం కల్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు శ్రీనివాస్ రెడ్డి చిన్న బాజీ ఎక్కంటి వెంకటేశ్వర్ రెడ్డి షేక్ మౌలాలి పాల్గొన్నారు.

## విద్యార్థులకు ట్యాబ్లు పంపిణీ చేసిన ముదేల



పిడుగురాళ్ల రూరల్ మేజర్‌న్యూస్

మండలంలోని కరాలపాడు గ్రామంలోని పాఠశాలలో విద్యార్థులకు ట్యాబులు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ ముదేల వెంకటేశ్వర రెడ్డి,గ్రామ నాయకులు సర్పంచులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతంలోని పేద విద్యార్థులకు లాప్టాప్ లను అందిస్తున్న మాగులూరి ఫౌండేషన్



పెదకూరపాడు మేజర్‌న్యూస్

మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నారై మాగులూరి భాను ప్రకాష్ సహకారంతో పెదకూరపాడు మండలం 75 తాళ్లూరు గ్రామంలో సివిల్స్ కు ప్రిపేర్ అవుతున్నటువంటితాళ్లూరి జోషి పద్మఅనే విద్యార్థినికి విద్యా అవసరాల నిమిత్తం లాప్టాప్ ని అందించారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల విద్యా వ్యాప్తికై తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్న మాగులూరి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు భాను ప్రకాష్ సేవలను గ్రామస్తులు కొనియాడారు. మాగులూరి ఫౌండేషన్ స్ఫూర్తిగా తీసుకొని విదేశాల్లో స్థిరపడిన భారతీయులు గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులకు చేదోడు వాదోడుగా నిలిసి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాగులూరి భాను ప్రకాష్, కుంచనపల్లి కిరణ్, కొండవీటి ప్రసాద్, ఏటికూరి సురేష్, తాళ్లూరి రమేష్, శివాజీ, అచ్చంపేట మండల తెదేపా అధ్యక్షుడు నందిగం ఆశీర్వాదం, కోనూరు లక్ష్మీనారాయణ, సుబ్బారావు మాస్టారు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఆదిరెడ్డి మృతికి రాజేష్‌నాయుడు సంతాపం



నాదెండ్ల, మేజర్ న్యూస్

మండలంలోని చందవరం గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిమ్మారెడ్డి ఆదిరెడ్డి పరమపదించారు. అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన శనివారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. సమాచారం తెలుసుకున్న పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త రాజేష్ నాయుడు చందవరం గ్రామానికి వెళ్లి ఆదిరెడ్డి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు. ఆదిరెడ్డి కుమారుడు నరసింహారెడ్డి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చేరెడ్డి అంకిరెడ్డి, చేరెడ్డి వెంకటరెడ్డి, గొంటు వెంకట్రామిరెడ్డి, పేరం వీరాంజనేయరెడ్డి, చేరెడ్డి కోటిరెడ్డి, తిమ్మారెడ్డి పాపిరెడ్డి, రామిశెట్టి తాండవేశ్వరరావు, సీనియర్ నాయకులు సింగారెడ్డి కోటిరెడ్డి, మైనార్టీ కార్పోరేషన్ స్టేట్ డైరెక్టర్ దరియావలి, పంగులూరి వెంగళరాయుడు, సాపా సైదావలి, నాగభైరు వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

## 45 రోజుకు చేరిన అంగన్వాడీల సమ్మె





మాచర్ల టౌన్, మేజర్ న్యూస్:

తమ సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని పోరాటం చేస్తున్న అంగన్వాడీ టీచర్లు ఆయాలు చేస్తున్న సమ్మె శనివారం నాటికి 40వ రోజుకు చేరింది 40వ రోజు సమ్మె శిబిరాన్ని కాంగ్రెస్ జనసేన పలు ప్రజాసంఘాల నాయకులు సందర్శించి అంగన్వాడీలకు తమ పూర్తి మద్దతు తెలియజేశారు. కాంగ్రెస్ నాయకులు డాక్టర్ వై రామచంద్రారెడ్డి మాట్లాడుతూ వందల కోట్లు ఖర్చుపెట్టి విగ్రహాలు పెట్టినంతమాత్రాన పేదల జీవితాల్లో మార్పు రాదని నిరుపేద కుటుంబాలకు చెందిన అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. యుటిఎఫ్ నాయకులు జనసేన నాయకులు కూడా తమ పూర్తి మద్దతు తెలియజేశారు సమ్మెలో భాగంగా అంగన్వాడీలు అంబేద్కర్ సెంటర్లో రోడ్డుపై రాస్తారోకో చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పలనాడు డివిజన్ నాయకులు ఆంజనేయులు నాయక్ బండ్ల మహేష్ అంగన్వాడీ యూనియన్ నేతలు ఉషారాణి కోటేశ్వరి శివ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన యువకులు, విద్యార్థులు

చిలకలూరిపేట, మేజర్‌న్యూస్

కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు షేక్ ఇమ్రాన్ యువజన కాంగ్రెస్ నాయకుడు షేక్ నదీమ్ ల నాయకత్వంలో 25 మంది వివిధ వర్గాలకు చెందిన కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరడం అభినందనీయమని పిసిసి కార్యదర్శి గోవిందు శంకర్ శ్రీనివాస్, మైనారిటీ నాయకులు హాజీ షేక్ సలాం అన్నారు. కాంగ్రెస్ పాలనకు భాజపా, వైకాపాతెదేపాల పాలనలకు మధ్యగల వ్యత్యాసాన్ని గమనంలోకి తీసుకుని కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్నారని అన్నారు. రాష్ట్ర భవిష్యత్తు ప్రజల భవిష్యత్తు ముఖ్యంగా యువకులు, విద్యార్థుల భవిష్యత్తు కాంగ్రెస్ పార్టీ ద్వారానే బాగుంటుందని భావించి కాంగ్రెస్ పార్టీలోకి రావడం చాలా ఆనందదాయకంగా ఉందని ఈనాడు కాంగ్రెస్ పార్టీలో 25 మంది కార్యకర్తలను చేర్చిన షేక్ ఇమ్రాన్ షేక్ నదీమ్ లు అభినందనీయులని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి యం రాధాకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పట్ల రోజురోజుకు ఆదరణ పెరుగుతుందని, విద్యావంతులైన నిరుద్యోగ యువకులు విద్యార్థులు



కాంగ్రెస్ పార్టీ పట్ల ఆకర్షితులవుతున్నారు అని అన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక తరగతి హోదా ఇచ్చినా తెచ్చినా కాంగ్రెస్ కే సాధ్యమని ప్రజలు నమ్ముతున్నారనడానికి నిదర్శనమే కాంగ్రెస్ పార్టీలో యువకులు విద్యావంతుల చేరికని రాధాకృష్ణ అన్నారు. గత పది సంవత్సరాల్లో రాష్ట్రాన్ని పాలించిన వృద్ధ, యువ ముఖ్యమంత్రులు ఇద్దరూ విద్యావంతులైన నిరుద్యోగ యువత భవిష్యత్తుతో చెలగాట మాడారని, విద్యావంతులైన నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే బృహత్తర ప్రణాళిక రాహుల్ గాంధీ రూపకల్పన చేసినందున యువకులు, విద్యార్థులు కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారని అన్నారు ఈనాడు పార్టీలో చేరిన యువకులు విద్యార్థులు వ్యక్తిగత ప్రచారం చేయడం ద్వారా వారి మిత్రులను సన్నిహితులను పార్టీలోకి తీసుకురా వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎం రాధాకృష్ణ పిసిసి కార్యదర్శులు గోవిందు శంకర్ శ్రీనివాస్ ఉప్పుటూరి అనిల్ కుమార్ మైనారిటీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు హాజీ షేక్ సలాం మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షు రాలు షేక్ కరిమూన్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇంటూరి భవాని వెంకటేష్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అన్నపురెడ్డి ఈశ్వర్ ప్రధాన కార్యదర్శి కారుచోల స్వప్న కుమార్ యన్. ఎస్. యు. ఐ నాయకులు షేక్ బాషా నంబూరి నరేంద్ర,బి.సి నాయకులు మర్రి భాస్కర రావు కుమ్మర నాగరాజు, షేక్ నదీమ్, యస్ ప్రేమ్ కుమార్, షేక్ మున్నా షేక్ బషీర్, పఠాన్ నస్రుద్దీన్ యస్ గోపి తదితరులు ఉన్నారు.

## కులగణన సర్వే ప్రారంభం



చిలకలూరిపేట, మేజర్ న్యూస్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా "కుల గణన" కార్యక్రమమును 19.01.2024 న రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించడం జరిగింది. ఇందులో భాగంగా చిలకలూరిపేట పురపాలకసంఘ పరిధిలో 19.01.2024 నుండి 28.01.2024 వరకు వాలంటీర్ల, వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా కుల గణన చేపట్టుట జరుగుచున్నది. ఈ "కుల గణన సర్వేలో భాగంగా వాలంటీర్లు, సంభందిత వార్డు సచివాలయ సిబ్బంది ప్రతీ ఇంటికి వెళ్లి గృహ యజమానుల యొక్క ఆర్ధిక, సామజిక స్థాయి వివరాలను మొబైల్ అప్లికేషన్ నందు నమోదు చేయడం జరుగుతుంది. కుల గణన యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఆయా కులాల ఆర్థిక, సామజిక, విద్య తదితర ఆంశాల పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వం తెలుసుకోడానికి, తద్వారా ప్రజలకు సంక్షేమ పథకాలు అంధించడానికి ఉపయోగపడుతుంది. ది. 19.01.2024 నుండి 28.01.2024 వరకు ఇంటింటికి వెళ్ళిన సమయములో ఎవరైనా అందుబాటులో లేనట్లైతే జనవరి 29 నుండి ఫిబ్రవరి 2 వ తేది వరకు దగ్గరలోని సచివాలయం నందు నమోదు చేసుకొనే అవకాశము రాష్ట్ర ప్రభుత్వం కల్పించియున్నారు. ఇందులో భాగంగా పల్నాడు జిల్లా, చిలకలూరిపేట పురపాలక సంఘము నందు జరుగుచున్న "కుల గణన సర్వే" కార్యక్రమమును పట్టణంలోని 4వ వార్డు సచివాలయము (జాలయ్య కాలని) పరిధిలోని నెహ్రూనగర్ నందు పల్నాడు జిల్లా చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ జి. శ్రీనివాస్ , మునిసిల్ కమీషనర్ సి.హెచ్ గోవింద రావు , మండల ఎ. యస్. ఓ. శ్రీమతి స్వరూప రాణి గారు, నోడల్ ఆఫీసర్ షేక్ దావూద్ షరీఫ్ , "కుల గణన సర్వే" జరుగుతున్న తీరును పరిశీలించి, సర్వే సిబ్బందికి తగు సూచనలు జారిచేసియున్నారు. సదరు ఈ కార్యక్రమము నందు వార్డు ఇంచార్జి దాసరి మర్దు, వార్డ్ కౌన్సిలర్ సి.హెచ్ విల్సన్ వార్డ్ అడ్మిన్ సెక్రటరి కె. శ్రీనివాసరావు మరియు వాలంటీర్లు పాల్గొనియున్నారు.

## ఈ నెల 24న పిడుగురాళ్లలో జాబ్ మేళా


నరసరావుపేట, మేజర్‌న్యూస్

ఈనెల 24న పిడుగురాళ్ల లోని స్కిల్ హబ్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో డిపార్ట్మెంట్ ఆఫ్ స్కీల్స్ డెవలప్మెంట్ అండ్ ట్రైనింగ్ వారి అధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్ధ మిని జాబ్ మేళ నిర్వహిస్తున్నట్లు పల్నాడు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కే. సంజీవరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని పిడుగురాళ్ల పరిసర ప్రాంత యువతి యువకులు అందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ జాబ్ మేళాకు సుమారు 3 కంపెనీలు పాల్గొంటున్నాయి, ఉదాహరణకు హెటిరో డ్రగ్స్, పేటీఎం మరియు ఇన్నోవా సోర్స్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ వంటి పలు రకాల కంపెనీలు హాజరవుతున్నాయి అని తెలియజేసారు. జీతం వారి విద్యార్హతను బట్టి సుమారు 10,000 %--% 25,000 రూపాయల వరకు ఉండవచ్చని తెలిపారు. ఈ జాబ్ డ్రైవ్ కు ఎస్ఎస్‌సి, ఇంటర్, ఐటివఐ, డిగ్రీ, బి.టేక్, డిప్లొమా, ఫార్మసి, మరియు పి.జి విభాగముల వరకు చదువుకున్నటు వంటి 18-30 సం॥ల వయసు గల నిరుద్యోగ యువతి యువకులు వారి యొక్క బయోడేటా లేదా రెస్యూమ్, ఎడ్యుకేషన్ సర్టిఫికేట్స్ జిరాక్స్, ఆధార్ నకలు మరియు పాస్ పోర్ట్ ఫోటో తో నేరుగా ఇంటర్వ్యూ కు హాజరు కాగలరు. ఉదయం 9:30 నుండి సాయంత్రం 04:00 వరకు ఇంటర్వ్యూలు జరుగును. సంప్ర దించవలసిన నంబర్లు: పి శ్రీకాంత్ - 94921581 53, ఔత్సాహిక యువతి యువకులు ముందుగా www.skilluniverse/apssdc.in అనే వెబ్ సైట్ నందు రిజిస్టర్ చేసుకోగలరు. మరిన్ని వివరములకు పైన తెలిపిన నంబర్లను సంప్రదించగలరు. రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోనటువంటి యువతీ యువకులు జాబ్ డ్రైవ్ జరుగు ప్రదేశం నందు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు అని గమనించగలరు.

## ఫిబ్రవరి 10,11న జరిగే చెకుముకి సైన్స్ సంబరాలు విజయవంతం చేయాలి

చిలకలూరిపేట, మేజర్ న్యూస్

స్థానిక సిఐటియు కార్యలయం సిద్దయ్య విజ్ఞాన కేంద్రంలో శనివారం జనవిజ్ఞాన వేదిక పల్నాడు జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ముఖ్య అతిధిగా రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ డా..యం. గేయానంద్ హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ శాస్త్ర ప్రచారంలో జనవిజ్ఞాన వేదిక 36 ఏళ్లుగా కృషి చేస్తూ అనేక విజయాలు సాధించిందన్నారు. మూఢవిశ్వాసలు తొలిగినప్పుడే దేశం అన్నిరంగాలలో విజయం సాధిస్తుందన్నారు. ఫిబ్రవరి 10, 11 తేదీలలో చిలకలూరిపేటలో నిర్వహించే రాష్ట్ర స్థాయి చెకుముకి సైన్సు సంబరాలను విజయవంతం చేయాలని వారు కోరారు.



అనంతరం 'సైంట్ టిఫిక్ టెంపర్, అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. అలాగే చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహించ తలపెట్టిన సాధినేని చౌదరయ్య పబ్లిక్ స్కూల్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్రా రామారావు, అల్ ఇండియా సైన్సు నెట్వర్క్ సభ్యులు శ్రీనివాస్, రాష్ట్ర కమిటీ సోషల్ మీడియా కన్వీనర్ జయ ప్రకాష్, పల్నాడు జిల్లా అధ్యక్షులు దార్ల బుజ్జిబాబు, ట్రెజరర్ ఎస్. చలపతిరావు, జిల్లా యూత్ అస్యక్షులు రమేష్, స్థానిక డివిజన్ అధ్యక్షురాలు సిహెచ్ సృజన, ఉన్నవ రాజేష్, ట్రెజరర్ రహీం తదితరులున్నారు.

APPSC, TSPSC Group Exams Special

# భారతీయ సమాజం

ప్రాచీన భారతదేశంలో స్త్రీల స్థితిగతులకు సంబంధించి రెండు ఆలోచనా విధానాలు ఉన్నాయి. ఒక పాఠశాల స్త్రీలను 'పురుషులతో సమానం' అని అభివర్ణించగా, మరొక పాఠశాల స్త్రీలను అగౌరవంగా మాత్రమే కాకుండా సానుకూల ద్వేషంతో కూడా ఉంచుతుందని పేర్కొంది. రెండు పాఠశాలలు తమ అభిప్రాయాన్ని అందించ డానికి మతపరమైన సాహిత్యం నుండి అనేక భాగాలను సూచిస్తాయి.

ఆపస్తంబ ఇలా సూచించింది: "స్త్రీ ఒక మార్గంలో నడుస్తున్నప్పుడు అందరూ ఆమెకు ఒక మార్గాన్ని కల్పించాలి". మనం గౌరవించే వారి పట్ల మనం ఈ విధంగా ప్రవర్తిస్తాము కాబట్టి, ఇది స్త్రీల పట్ల ఉన్న ఉన్నతమైన గౌరవాన్ని సూచిస్తుంది. మను ఇలా అన్నాడు: "ఎక్కడ స్త్రీ సంబంధాలు దుఃఖంతో జీవిస్తారో, ఆ కుటుంబం త్వరలో పూర్తిగా నశిస్తుంది, కానీ వారు సంతోషంగా లేని చోట కుటుంబం ఎప్పటికీ అభివృద్ధి చెందుతుంది". యాజ్ఞవల్క్యుడు ఇలా అన్నాడు: "స్త్రీలు భూమిపై ఉన్న అన్ని దైవిక సద్గుణాల స్వరూపులు. సోముడు వారికి తన పవిత్రతను ప్రసాదించాడు, గంధర్వుడు వారికి వాక్ మాధుర్యాన్ని ఇచ్చాడు మరియు అగ్ని వారిని అత్యంత ఆకర్షణీయంగా చేయడానికి తన తేజస్సును కురిపించాడు".

రామాయణం మరియు మహాభారతాలలో కూడా వారి గురించి ఇటువంటి ఉన్నతమైన ఆదర్శాలు పునరావృతమయ్యాయి. మహాభారతంలో, స్త్రీలు గృహ జీవితానికి కేంద్రాలుగా మాత్రమే కాకుండా మొత్తం సామాజిక సంస్థకు ఇరుసులుగా కూడా ఉన్నారు. మరోవైపు, మహిళలు బలహీన మనస్తత్వం మరియు విశ్వసించడానికి అనర్హులుగా పరిగణించబడ్డారు.

**మహిళా సాధికారత సాధించడానికి చర్యలు**

మహిళల సాధికారత క్రింది వాటిని సముపార్జించడానికి కృషి చేయడం లక్ష్యంగా ఉంది–

- వారి హక్కులపై అవగాహన కల్పించారు.
- మెరుగైన జీవన ప్రమాణాలు.
- ఉత్పాదక వనరుల సమాన యాజమాన్యం.
- ఆమెకు మరియు ఆమె పిల్లలకు మెరుగైన ఆరోగ్య సంరక్షణ.
- ఉన్నత అక్షరాస్యత స్థాయి మరియు విద్య.
- ఆర్థిక, వాణిజ్య రంగాల్లో భాగస్వామ్యం పెరిగింది.
- స్త్రీలలో స్వావలంబన, ఆత్మవిశ్వాసం మరియు ఆత్మగౌరవాన్ని సాధించండి.

స్త్రీల సాధికారత అంటే స్త్రీలను ఆర్థికంగా స్వతంత్రంగా మరియు వ్యక్తిగతంగా స్వావలంబనతో, సానుకూలమైన ఆత్మగౌరవంతో ఎలాంటి క్లిష్ట పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు వారిని సన్నద్ధం చేయడం. మహిళా సాధికారత అనేది ఒక చైతన్యవంతమైన ప్రక్రియ, ఇందులో అవగాహన సాధించే వాస్తవికత చక్రం ఉంటుంది.

2001 సంవత్సరాన్ని 'మహిళల సాధికారత సంవత్సరంగా జరుపుకుంటారు. భారత ప్రభుత్వం మహిళల స్థితిగతులను పెంపొందించడానికి మరియు లింగ సమానత్వాన్ని స్థాపించడానికి అనేక చర్యలు చేపట్టింది మరియు నిజాయితీగా ప్రయత్నాలు చేస్తోంది. మహిళా సమస్యలకు సంబంధించి భారత ప్రభుత్వం ప్రధానంగా సంక్షేమ ఆధారిత విధానాన్ని అవలంబించింది. ఐదవ పంచవర్ష ప్రణాళికలో, "సంక్షేమం" నుండి "అభివృద్ధి" అనే విధానంలో మార్పు జరిగింది. ఈ కొత్త విధానం అభివృద్ధి సేవలతో సంక్షేమాన్ని ఏకీకృతం చేసింది.ఆరవ పంచవర్ష ప్రణాళికలో ఆరోగ్యం, విద్య మరియు ఉపాధిపై దృష్టి సారించి బహుళ-క్రమశిక్షణా విధానాన్ని అవలంబించారు.

ఏడవ ప్రణాళికలో, మహిళలకు ప్రత్యక్ష ప్రయోజనాలను అందించే లబ్ధిదారుల-ఆధారిత కార్యక్రమాల ద్వారా వారి ఆర్థిక మరియు సామాజిక స్థితిని పెంచే లక్ష్యంతో మహిళల కోసం అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించబడ్డాయి. ఎనిమిదవ పంచవర్ష ప్రణాళిక 'అభివృద్ధి నుండి సాధికారత వైపు ఖచ్చితమైన మార్పును సూచిస్తుంది స్త్రీలు.

భారత రాజ్యాంగం మహిళలకు సమానత్వానికి హామీ ఇవ్వడమే కాకుండా, మహిళలకు అనుకూలంగా సానుకూల వివక్ష చర్యలను అనుసరించడానికి రాష్ట్రానికి అధికారం ఇస్తుంది. భారత రాజ్యాంగంలోని 73 మరియు 74 సవరణలు, 1993 మహిళలకు పంచాయతీలు మరియు మునిసిపాలిటీలలోని స్థానిక సంస్థలలో మూడింట ఒక వంతు స్థానాలను రిజర్వేషన్లు కల్పించాయి.

మహిళలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడేందుకు వివిధ చట్టాలు ఆమోదించబడ్డాయి. ఈ శాసనపరమైన చర్యలలో హిందూ వివాహ చట్టం, 1955, హిందూ వారసత్వ చట్టం 1956, వరకట్న నిషేధ చట్టం, 1961, గర్భం యొక్క వైద్య రద్దు చట్టం 1971, సమాన వేతన చట్టం 1976 మరియు బాల్య వివాహ నిరోధక చట్టం 1976 ఉన్నాయి.

మహిళా సాధికారత కోసం భారత ప్రభుత్వం ఎప్పటికప్పుడు వివిధ సంక్షేమ చర్యలు చేపట్టింది. వారు శిక్షణ కోసం ఉపాధి కార్యక్రమం 1987, మహిళకు మద్దతుగా ఉన్నారు స్మృద్ధి యోజన 1993, రాష్ట్రీయ మహిళ కోష్ 1993, ఇందిరా మహిళ యోజన 1995, మహిళలకు రుణాలు మరియు ఉపాధి అవకాశాలను అందించడానికి గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు మరియు పిల్లల అభివృద్ధి %ఖిణజొజ=ూ% ప్లాన్%ర%1997, మరియు బాలిక సమృషి ఆడపిల్ల కోసం యోజన 1997. 12 జూలై 2001న, మహిళా సమృద్ధి యోజన మరియు ఇందిరా మహిళ యోజన ' స్వయం సిద్ధ" అనే ఇంటిగ్రేటెడ్ సెల్ఫ్-హెల్ప్ గ్రూప్ ప్రోగ్రామ్‌లో విలీనం చేయబడింది .

**మహిళల కోసం జాతీయ దృక్పథ ప్రణాళిక 1988**

మహిళలకు సంబంధించిన జాతీయ దృక్కోణ ప్రణాళిక [NPP] విధానాలు మరియు కార్యక్రమాలలో మహిళల సమస్యలను ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడానికి రూపొందించబడింది. ఇది మహిళల సంక్షేమం మరియు అభివృద్ధికి ఉద్దేశించిన సిఫార్సుల సమితిని కలిగి ఉంది, ఇప్పటికే ఉన్న అభివృద్ధి పారామితులకు అనుగుణంగా సూత్రాలు మరియు ఆదేశాల ద్వారా మార్గనిర్దేశం చేయబడుతుంది. మహిళల ఆందోళనలను హైలైట్ చేయాల్సిన అవసరాన్ని NPP గుర్తించింది. మహిళల అభివృద్ధికి సమాంతర ఉపస్రవంతి వివక్ష మరియు అణచివేతను శాశ్వతం చేస్తుందని పేర్కొంది. ఇది వారికి ప్రజాస్వామ్య, సమానత్వ, లౌకిక మరియు సహకార సామాజిక నిర్మాణాన్ని సృష్టించే ప్రత్యామ్నాయ వ్యూహాన్ని ఊహించింది. ఇది గ్రామీణాభివృద్ధి, ఆరోగ్యం, చట్టం, రాజకీయ భాగస్వామ్యం, విద్య, ఉపాధి మద్దతు సేవలు, కమ్యూనికేషన్ మరియు స్వచ్ఛంద చర్యల రంగాలకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికల శ్రేణిని ఏర్పాటు చేసింది. వీటిలో కొన్ని ఇప్పటికే అమలులోకి వచ్చాయి.

**జాతీయ మహిళా కమిషన్ [NCW]**

మహిళల హక్కులు మరియు ప్రయోజనాలను కాపాడేందుకు నేషనల్ కమిషన్ ఫర్ ఉమెన్ యాక్ట్, 1990 ప్రకారం నేషనల్ కమిషన్ ఫర్ ఉమెన్, చట్టబద్ధమైన సంస్థను ఏర్పాటు చేశారు.

**NCW యొక్క ప్రధాన లక్ష్యాలు:**

- రాజ్యాంగం క్రింద మహిళలకు అందించబడిన భద్రతలకు సంబంధించిన అన్ని విషయాలను పరిశోధించడానికి, పరిశీలించడానికి మరియు సమీక్షించడానికి.



## భారతదేశంలో మహిళలు

- మహిళా నిర్దిష్ట మరియు స్త్రీ సంబంధిత చట్టాల అమలును సమీక్షించండి మరియు అవసరమైన సవరణలను సూచించండి.
- నిఘా ఉంచేందుకు మరియు మహిళల ఫిర్యాదుల పరిష్కారాన్ని సులభతరం చేయడానికి ఒక ఏజెన్సీగా పనిచేయడం.
- బాధిత మహిళల ఫిర్యాదులను వినడానికి కమిషన్ బహిరంగ విచారణలను కూడా నిర్వహిస్తుంది.

**మహిళా సాధికారత కోసం జాతీయ విధానం 2001**

మహిళల అభివృద్ధి, అభివృద్ధి మరియు సాధికారత తీసుకురావడం ఈ పాలసీ లక్ష్యం. ఈ విధానం యొక్క లక్ష్యాలు:

- మహిళల పూర్తి అభివృద్ధి కోసం సానుకూల ఆర్థిక మరియు సామాజిక విధానాల ద్వారా వాతావరణాన్ని సృష్టించడం, వారి పూర్తి సామర్థ్యాన్ని గ్రహించేలా చేయడం.
- రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక మరియు పౌర అన్ని రంగాలలో పురుషులతో సమానంగా స్త్రీలు అన్ని మానవ హక్కులు మరియు ప్రాథమిక స్వేచ్ఛను న్యాయబద్ధంగా మరియు వాస్తవికంగా ఆస్వాదించడం.
- దేశం యొక్క సామాజిక, రాజకీయ మరియు ఆర్థిక జీవితంలో మహిళల భాగస్వామ్యం మరియు నిర్ణయం తీసుకోవడంలో సమాన ప్రాప్తి .
- మహిళలకు ఆరోగ్య సంరక్షణ, అన్ని స్థాయిలలో నాణ్యమైన విద్య, వృత్తి మరియు వృత్తిపరమైన మార్గదర్శకత్వం, ఉపాధి, సమాన వేతనం, వృత్తిపరమైన ఆరోగ్యం మరియు భద్రత, సామాజిక భద్రత మరియు ప్రభుత్వ కార్యాలయం మొదలైన వాటికి సమాన ప్రవేశం.
- మహిళల పట్ల అన్ని రకాల వివక్షలను తొలగించే లక్ష్యంతో న్యాయ వ్యవస్థను బలోపేతం చేయడం.
- పురుషులు మరియు మహిళలు ఇద్దరూ చురుకైన భాగస్వామ్యం మరియు ప్రమేయం ద్వారా సామాజిక వైఖరులు మరియు సమాజ అభ్యాసాలను మార్చడం.
- అభివృద్ధి ప్రక్రియలో లింగ దృక్పథాన్ని మెయిన్ స్ట్రీమింగ్ చేయడం.
- స్త్రీలు మరియు ఆడపిల్లలపై వివక్ష మరియు అన్ని రకాల హింసల నిర్మూలన.
- పౌర సమాజ ప్రత్యేక మహిళా సంస్థలతో భాగస్వామ్యాన్ని నిర్మించడం మరియు బలోపేతం చేయడం.

**మహిళా సాధికారత కోసం జాతీయ విధానం**

2001 మహిళల ఆర్థిక మరియు సామాజిక సాధికారత కోసం అనేక చర్యలను సూచించింది. వీటిలో కొన్ని క్రింది విధంగా వివరించబడ్డాయి:

- మహిళల ఆర్థిక సాధికారత
- పేదరిక నిర్మూలన

మహిళలు అత్యధిక జనాభాను దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నందున మరియు చాలా తరచుగా అత్యంత పేదరికంలో ఉన్నందున, అంతర్గత గృహ మరియు సామాజిక వివక్ష యొక్క కఠినమైన వాస్తవాలను పరిగణనలోకి తీసుకుంటే, స్థూల ఆర్థిక విధానాలు మరియు పేదరిక నిర్మూలన కార్యక్రమాలు అటువంటి మహిళల అవసరాలు మరియు సమస్యలను ప్రత్యేకంగా పరిష్కరిస్తాయి. మహిళల కోసం ప్రత్యేక లక్ష్యాలతో ఇప్పటికే మహిళా ఆధారిత కార్యక్రమాల మెరుగైన అమలు ఉంటుంది. పేద మహిళలను సమీకరించడం మరియు వారి సామర్థ్యాలను పెంపొందించడానికి అవసరమైన సహాయక చర్యలతో పాటు వారికి అనేక ఆర్థిక,సామాజిక ఎంపికలను అందించడం ద్వారా వారి చైతన్యం మరియు సేవల కలయిక కోసం చర్యలు తీసుకోబడతాయి.

**మహిళలు మరియు ఆర్థిక వ్యవస్థ**

అటువంటి ప్రక్రియలలో వారి భాగస్వామ్యాన్ని సంస్థాగతీకరించడం ద్వారా స్థూల-ఆర్థిక మరియు సామాజిక విధానాల రూపకల్పన మరియు అమలులో మహిళల దృక్పథాలు చేర్చబడతాయి. వ్యవసాయం మరియు అనుబంధ రంగాలలో మహిళల కీలక పాత్రను దృష్టిలో ఉంచుకుని, ఉత్పత్తిదారులుగా, శిక్షణ, పొడిగింపు మరియు వివిధ కార్యక్రమాల ప్రయోజనాలు వారి సంఖ్యకు అనులోమానుపాతంలో వారికి చేరేలా చూసేందుకు కేంద్రీకృత ప్రయత్నాలు చేయబడతాయి.

**మహిళల సామాజిక సాధికారత– చదువు**

మహిళలు, బాలికలకు సమాన విద్య అందేలా చూస్తారు. వివక్షను నిర్మూలించడానికి, విద్యను విశ్వవ్యాప్తం చేయడానికి, నిరక్షరాస్యతను నిర్మూలించడానికి, లింగ-సున్నితమైన విద్యా వ్యవస్థను రూపొందించడానికి, బాలికల నమోదు మరియు నిలుపుదల రేటును పెంచడానికి మరియు జీవితకాల అభ్యాసంతో పాటు వృత్తి అభివృద్ధిని సులభతరం చేయడానికి విద్య యొక్క నాణ్యతను మెరుగుపరచడానికి ప్రత్యేక చర్యలు తీసుకోబడతాయి.

మహిళల వృత్తి/సాంకేతిక నైపుణ్యాలు ఆరోగ్యం

పౌష్టికాహారం, ఆరోగ్య సేవలు రెండింటినీ కలిగి ఉన్న మహిళల ఆరోగ్యానికి సమగ్రమైన విధానం అవలంబించబడుతుంది మరియు జీవిత చక్రంలోని అన్ని దశలలో మహిళలు మరియు బాలికల అవసరాలపై ప్రత్యేక శ్రద్ధ ఇవ్వబడుతుంది. మహిళలపై హింస దాని సంభవనీయతను తగ్గించే ఉద్దేశ్యంతో సమర్థవంతంగా పరిష్కరించబడతాయి. కేంద్ర మరియు రాష్ట్ర స్థాయిలలో ఉన్న మహిళల అభ్యున్నతిని ప్రోత్సహించడానికి సంస్థాగత యంత్రాంగాలు బలోపేతం చేయబడతాయి.

Pradeep Kumar
Tenali.



## రోడ్డు ప్రమాదాలను తగ్గించాలి

### జిల్లా కలెక్టర్ శివశంకర్



నరసరావుపేట మేజర్‌న్యూస్

పల్నాడు జిల్లాలో 35వ జాతీయ రహదారి భద్రతా మసోత్స వాలను జిల్లా కలెక్టర్ శివశంకర్‌లోతేటి శనివారం ప్రారంభిం చారు. ఈ సంధ్భంగా, కలెక్టరు కార్యాలయంలో రహదారి భద్రత కి సంబంధించిన ప్రచార బ్యానర్స్ మరియు పోస్టర్స్ ను ఆయన విడుదల చేశారు. రహదారి భద్రత మసోత్సవాలు ఈ నెల 20 నుండీ ఫిబ్రవరి 19 వరకు జరుగుతాయని వెల్లడించారు. మన రాష్ట్రంలో ప్రతి యేటా 8వేల మంది ప్రమాదాల బారిన పడి మరణిస్తున్నారని, ఈ సంఖ్య తగ్గించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. రహదారి భద్రత అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి లో రహదారి భద్రత పై అవగాహన పెరగాలని రహదారి భద్రతలో అనుబంధ శాఖలు రవాణా, పోలీస్, రహదారి ఇంజనీరింగ్, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు సమన్వంతో కలసి పని చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ కె.వినాయకం, జిల్లా రవాణా శాఖ అధికారి టి. కె. పరందామ రెడ్డి, డి.ఎస్.పి. మహేష్, ఆర్ & బి ఇ.ఇ రాజ నాయిక్, పంచాయతీ రాజ్ డి. ఇ నాగేశ్వర బాబు మరియు రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## 10వ వార్డులో రూ.40లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

చిలకలూరిపేట, మేజర్‌న్యూస్

పట్టణంలోని 10వ వార్డులో బెల్జియం కంపెనీ పక్కన రూ.40లక్షల సచివాలయ నిధులతో మూడు సీసీ రహదారులు, కాల్వల నిర్మాణానికి వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు శనివారం శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమంలో బషీర్‌మేస్త్రి, మునిసిపల్ వైస్‌ఛైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు, వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి, మైనార్టీ కార్పోరేషన్ స్టేట్ డైరెక్టర్ దరియావలి, పంగులూరి వెంగళరాయుడు, 9వ వార్డు కౌన్సిలర్ విల్సన్, సాపా సైదావలి, సయ్యద్ జమీర్, షేక్ ఖాజావలి, షేక్ అహ్మద్, పఠాన్ మస్తాన్‌వలి, నాగభైరు వెంకట్, సింగారెడ్డి కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జునసాగర్ ప్రాజెక్టు కుడికాలువ నీటి నిలిపివేత



విజయపురిసౌత్, మేజర్‌న్యూస్:

నాగార్జునసాగర్ కుడికాలువకు శనివారం నీటిని నిలుపుదల చేశారు. కృష్ణానది యాజమాన్య బోర్డు ఈ నెల 8న తాగు నీటి అవసరాల నిమిత్తం 5 టీఎంసీల నీటిని నాగార్జునసాగర్ ప్రాజెక్టు కుడికాలువకు కేటాయించారు. ఉదయం కుడికాలువకు విడుదలవుతున్న 4,940 క్యూసెక్కులను గంటకు 1,000 క్యూసెక్కుల చొప్పున తగ్గిస్తూ 10 గంటలకు పూర్తిస్థాయిలో నీటి విడుదలను నిలిపివేశారు. ప్రస్తుతం సాగర్ జలాశయ నీటి మట్టం 520.30 అడుగుల వద్ద ఉంది.

# ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించండి





### మాజీ మంత్రి "కన్నా" పిలుపు

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్:

ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను పార్టీ నాయకులు గ్రామ, గ్రామాన ప్రజలకు వివరించాలని సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. పట్టణంలోని రఘురాం నగర్లో ఉన్న టిడిపి ప్రజా వేదికలో శనివారం టిడిపి అనుబంధ కమిటీల అధ్యక్ష, కార్యదర్శులు సమావేశం జరిగింది. సమావేశంలో పాల్గొన్న కన్నా లక్ష్మి నారాయణ మాట్లాడుతూ... ఫిబ్రవరి రెండో తేదీన ఎన్నికల నోటిఫికేషన్ వస్తుంది....ఎన్నికలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్ధం కావాలన్నారు. బాబు గ్యారంటీ గురించి ప్రజలకు వివరించాలన్నారు. ప్రభుత్వంపై విపరీతమైన వ్యతిరేకత ఉందన్నారు. రాష్ట్రాన్ని కాపాడుకోవాలంటే వైఎస్ జగన్‌ను రాష్ట్రం నుంచి తరిమి వెయ్యాలన్నారు. రాష్ట్ర భవిష్యత్తు సత్తెనపల్లి పై ఆధారపడి ఉందన్నారు. సత్తనపల్లి లో ఏ పార్టీ గెలిస్తే రాష్ట్రంలో ఆపార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే అమరావతి రాజధానిగా కొనసాగుతుందని, రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందన్నారు. అందరూ ఎన్నికల దిశగా పార్టీని బలోపేతం చేయాలన్నారు. సమావేశంలో సత్తెనపల్లి, ముప్పాళ్ళ, రాజుపాలెం, నకరికల్లు మండల పార్టీ అధ్యక్షులు ఆళ్ళ అమరేశ్వరావు, బత్తుల నాగేశ్వరావు, పల్లపాటి పెద్ది రాజు, నాదెండ్ల సత్యనారాయణ, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు మున్నా రాంబాబు, జిల్లా అధికార ప్రతినిధి పూజలు వెంకట కోటయ్య, నియోజకవర్గ మైనార్టీ సెల్ కన్వీనర్ రాంబో బుడే, నియోజకవర్గ తెలుగు యువత కన్వీనర్ చిన్నబోయిన రాఘవ్, నియోజకవర్గం ఎస్సీ సెల్ కన్వీనర్ బొక్క సంగీతరావు, మాజీ మున్సిపల్ వైస్- చైర్మన్ ఆతుకూరి నాగేశ్వరరావు- పట్టణ పార్టీ అధ్యక్షులు కటకం రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి జానీ బాబు, నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**"దేశం" తీర్థం పుచ్చుకున్న 25 కుటుంబాలు...**

ముప్పాళ్ల మండలం, మాదల గ్రామం నుంచి ముత్తినేని నరేంద్ర ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి 25 కుటుంబాలు మాజీ మంత్రివర్యులు కన్నా లక్ష్మీనారాయణ సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారిని హృదయ పూర్వకంగా కన్నా లక్ష్మీనారాయణ ఆహ్వానించారు.

**నియోజకవర్గ ఎస్సీ సెల్ కమిటీ ఇదే...!!**

తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఎస్సీ సెల్ కమిటీ కన్నా లక్ష్మీనారాయణ అధ్యక్షతన నియామకం జరి గింది. సత్తెనపల్లి నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్య క్షులుగా బొక్కా సంగీత రావు, ఉపాధ్యక్షులుగా చింత పల్లి చిన లక్ష్మయ్య , వాసా వెంకటేశ్వర్లు, దారా మునలయ్య, ప్రధానకార్యదర్శిగా కొరబండి అశోక్, అధికార ప్రతినిదులుగా చిలక చంటి బాబు, చాట్ల దేవదాసు. కార్యనిర్వాహక కార్యదర్శిలుగా చిలుక నరేష్, ప్రత్తిపాటి వెంకయ్య, నల్లూరి కిరణ్, వెలిశల వెంకట్రావు, గనుపల్లి కోటేశ్వరరావు, మద్దు నాగ రాజు, కార్యదర్శి లుగా అసాది నాగేశ్వరరావు, బోల మాల ప్రభుదాసు, మల్లవరపు జోజి, నాగెళ్ళ రాజేష్, దేపంగి మోజేష్, సోషల్ మీడియా కో- ఆర్డినేటర్ గా నాగెళ్ళ రామారావులను నియమించారు.

# ముగిసిన ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలు



నరసరావుపేట మేజర్ న్యూస్

నరసరావుపేట మండలం పార్లపాడు గ్రామంలో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు ముగిశాయి. పురుషులు క్రికెట్ క్రీడల విభాగంలో పాలపాడు జట్టు, స్త్రీలు విభాగంలో కొండకావూరు జట్లు ప్రథమస్థానంలో గెలుపొంది నియోజక వర్గం స్థాయికి ఎంపిక కావటం జరి గింది. అలానే కోకో లింగంగుంట్ల-2 పురుషుల జట్టు మరియు స్త్రీల జట్టు ప్రథమ స్థానంలో గెలుపొందారు. కబడ్డీ కాకాని పురుషుల జట్టు మరియు కాకాని స్త్రీల జట్టు ప్రదమ స్థానంలో గెలుపొందారు. వాలీబాల్ పమిడిపాడు పురుషుల జట్టు మరియు లింగం గుంట్ల-1 స్త్రీల జట్టు ప్రథమ స్థానంలో గెలుపొందారు. బ్యాట్మెంటన్ రావిపాడు -2 పురుషుల జట్టు, ఇస్సపాలెం స్త్రీల జట్టు ప్రథమ స్థానంలో గెలుపొందారు. నరసరావుపేట మండలంలో పదోవ తేదీ నుంచి ప్రారంభమై నేటి వరకు జరిగిన ఆడుదాం ఆంధ్ర పోటీలకు పైన తెలిపిన విధముగా సచివాలయాల పరిధిలోని జట్లు ప్రథమ స్థానంలో నిలిచాయి. ఈ జట్లు 24వ తేదీ నుంచి నియోజకవర్గ స్థాయిలో జరిగే పోటీలకు పాల్గొంటారని మండల స్థాయి ఆర్గనైజింగ్ చైర్మన్ ఎంపీడీవో ఉసెత్తి శ్రీనివాసరావు, కోఆర్డినేటర్ ఝాన్సీ రాణి (ఫిజికల్ డైరెక్టర్ శంకర భారతి పురం హై స్కూల్ లింగం గుంట్ల), గ్రౌండ్ ఇన్చార్జి కెవి శివప్రసాద్, పోటీల పర్యవేక్షకులు విజయసుందర్ దాసు తెలిపారు.

# వైసీపీ నాయకుడు చికెన్‌బాబు టీడీపీలో చేరిక

### ప్రజాక్షేత్రంలో వైసిపి తుడిచిపెట్టుకుపోవడం ఖాయం
### జగన్‌రెడ్డి అరాచక పాలనను వ్యతిరేకిస్తున్న ప్రజలు
### మాజీ ఎమ్మెల్యే జీ.వీ.ఆంజనేయులు




వినుకొండ, మేజర్‌న్యూస్

రాబోయే ఎన్నికల్లో భారీ ఓటమితో వైసిపి పార్టీ ప్రజాక్షేత్రం నుండి తుడిచి పెట్టుకు పోయేలా బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. విను కొండ పట్టణంలోని రెడ్డినగర్‌కు చెందిన వైసిపి నాయకుడు చికెన్ బాబు ఆధ్వర్యంలో 52 కుటుంబాలు పట్టణ పార్టీ అధ్యక్షులు ఆయుబ్ ఖాన్, పఠాన్ సుభాని అధ్యక్షతన వైసీపీని వీడి జీవి ఆంజనేయులు సమక్షంలో టిడిపిలో చేరారు. చికెన్ బాబుతో పాటు పార్టీలో చేరిన ముళ్ళమూరు మస్తాన్, ముస్తఫా, బాజీ, అమీరుద్దీన్, జియావుద్దీన్, జక్రి మౌలాలి, రామారావు, యోహాన్, దరియా, సుబ్బారావు, వెంకట్రావులతో పాటు చికెన్ బాబు బంధుమిత్రులు, అభిమానులు పార్టీలో చేరగా జీవి ఆంజనేయులు పచ్చ కండువాలు కప్పి పార్టీలకు సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ రెడ్డి అరాచక పాలనను వ్యతిరేకిస్తూ, రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు ప్రజలు సిద్ధమయ్యారని అన్నారు. అవినీతి అక్రమాలతో నిండిపోయిన అసమర్ధ, అహంకార ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పాలనతో విసిగిపోయిన వైసిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు స్వచ్ఛందంగా టిడిపిలో చేరుతున్నారని తెలిపారు. టిడిపి హయాంలో చేసిన నియోజకవర్గ అభివృద్ధిని గుర్తు తెచ్చుకున్న ప్రజలు టిడిపికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.